

# దళిత సాధికారత

DBRC News Letter

DALIT BAHUJAN RESOURCE CENTRE

January - March, 2026 | For private circulation only | Volume - 10 • Issue - 20




“ ప్రకాశం జిల్లాకు చెందిన 29 మంది చెంచు, యానాది తెగలకు చెందిన కార్మికులు తెలంగాణా లోని నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలంలోని బొగ్గు బట్టీలో 10 సంవత్సరాలుగా వెట్టి చాకిరీ కార్మికులుగా పనిచేయించబడుతున్నారు. డిబిఆర్‌సి వీరిని గుర్తించి, రెవిన్యూ, పోలీసు అధికార్ల సహకారంతో వెట్టి పని నుండి రక్షించింది. ”

# వెట్టి నుండి విముక్తి



**ప్రకాశం జిల్లా కురిచేడు మండలం వి.వై. కాలనీకి చెందిన చెంచు, గిరిజన కుటుంబాలకు చెందిన 29 మంది బాండెడ్ లేబర్ కార్మికులు నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం కల్వకుర్తి రోడ్డుకు సమీపంలో ఉన్న ఒక బొగ్గు బట్టీలో గత 10 సంవత్సరాలుగా బానిస కార్మికులుగా పనిచేయించబడుతున్నట్లు సమాచారం అందింది.**

ఈ సమాచారం అందిన వెంటనే దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రతినిధులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఈ విషయాన్ని ఇండియన్ లేబర్‌లైన్ సంస్థతో కలిసి నాగర్‌కర్నూల్ జిల్లా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీఓ) దృష్టికి తీసుకువచ్చారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే ఆర్డీఓ ఆదేశాల మేరకు తెలకపల్లి తహసీల్దార్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటైంది. ఎస్ఐ నరేష్ నేతృత్వంలోని పోలీస్ బృందం, జిల్లా కార్మికశాఖ అధికారి రాజ్‌కుమార్, జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి శ్రీశైలం కలిసి సంఘటన స్థలానికి వెళ్ళి కార్మికులను విచారించారు. విచారణలో చెంచు, యానాది కుటుంబాలు గత పది సంవత్సరాలుగా బొగ్గు బట్టీలలో బలవంతపు పని చేస్తున్నామని అధికారులకు తెలిపారు. తమను అక్కడి నుండి రక్షించి స్వగ్రామానికి పంపించాలని అధికారులను భావోద్వేగంతో కోరారు.

అనంతరం అధికారులు మొత్తం ఆరు కుటుంబాలకు చెందిన పురుషులు, మహిళలు, పిల్లలు కలిపి 29 మందిని బాండెడ్ లేబర్ నుండి రక్షించి, తదుపరి పునరావాస చర్యల కోసం జిల్లా కార్మిక శాఖ మరియు జిల్లా బాలల సంరక్షణ కమిటీకి అప్పగించారు. అనంతరం వారిని సురక్షితంగా వారి స్వగ్రామమైనన ప్రకాశం జిల్లా కురిచేడు మండలం వి.వై. కాలనీకి ప్రత్యేక వాహనంలో కాలనీకి తరలించడం జరిగింది.



వెట్టి నుండి విముక్తి పొందిన కార్మికులు తమకు సహాయ సహకారాలు అందించాలని కోరుతూ ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజబాబు ఐ.ఎ.ఎస్ గారిని కలిసి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం



కార్మికులతో ఒంగోలు జిల్లా జాయింట్ కలెక్టర్ డా॥కల్పనా కుమారి ఐ.ఎ.ఎస్ గారు ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను పరిష్కరిస్తామని, ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

---

ఈ ఘటనకు సంబంధించి బొగ్గు బట్టీ యజమాని లాలు పై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తసుకుంటామని తహసీల్దార్ విజయ్ కుమార్ మరియు ఎస్ఐ నరేష్ తెలిపారు. అనంతరం రక్షించబడిన బాండెడ్ లేబర్ కార్మికులను తీసుకెళ్లి కలెక్టర్ పి. రాజబాబు ముందు వారి సమస్యలను వివరించారు. కార్మికులకు తక్షణంగా అవసరమై సమాయం మరియు పునరావాస చర్యలపై కలెక్టర్ స్పందిస్తూ ఈ బాధ్యతను జాయింట్ కలెక్టర్‌కి అప్పగించారు. జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి కార్మికులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్మికుల్లో బాధిత కుటుంబానికి చెందిన నెలల పాపకు 'ప్రేరణ' అని నామకరణం చేశారు.

అనంతరం జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ఐసిడిఎస్ అధికారులను కార్మికులను తక్షణమే వారి గ్రామానికి పంపేలా ఆదేశించారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రాజకు& డైరక్టర్ అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ రెండు నెలల క్రితం యానాది కమ్యూనిటీకి చెందిన ఇద్దరు బాలికలను బాతులు మేపే యజమాని నుండి విముక్తి కల్పించడం జరిగిందని అన్నారు. ఇది ప్రకాశం జిల్లాలో ఈ సంవత్సరం తమ దృష్టికి వచ్చిన రెండో కేసు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ అధికారి గాయత్రి దేవి, సూర్య పేపర్ ప్రకాశం జిల్లా ఇన్చార్జి నాగేశ్వరరావు, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ స్టేట్ కోఆర్డినేటర్లు హేమలత, ఏరియా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, నాగమణి, ఇండియా లేబర్ లైన్ రాష్ట్ర ప్రతినిధి సురేష్ బాబు, ప్రకాశం జిల్లా ఇన్చార్జి ఏ. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ✸


ప్రజాస్వామ్యం కేవలం పాలనా విధానం కాదు, అది జీవన విధానం. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

Budget watch

# ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలి

**- అల్లడి దేవకుమార్,** రాష్ట్ర కన్వీనర్, దళిత గిరిజన బడ్జెట్‌వాచ్




**దళిత గిరిజనులకు ఆర్థిక న్యాయం చేకూర్చే లక్ష్యంతో రూపొందించిన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని దళిత, గిరిజన బడ్జెట్‌వాచ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ అన్నారు.** స్థానిక గుంటూరు అరండల్‌పేట లోని రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ హాల్లో దళిత, గిరిజన బడ్జెట్‌వాచ్ గుంటూరు జిల్లా సమావేశం మల్లెల చిన్నప్ప అధ్యక్షతన జరిగింది.

**అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ** సబ్ ప్లాన్ చట్టం అమలును సమీక్షించి మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2023వ సంవత్సరంలో విడుదల చేసిన జీవో ఎంఎస్ నం. 91 అమలుకు కార్యాచరణను రూపొందించి చర్యలు తీసుకోవాలని కోరారు. దళిత గిరిజనులకు, సమాజంలోని ఇతర వర్గాలకు అభివృద్ధిలో అంతరాలను తగ్గించి వారికి ప్రత్యేకంగా ప్రయోజనం చేకూర్చే పథకాలను రూపొందించి ఖర్చు చేయాలని కోర్యరు. దళిత, గిరిజన నాయకులు, కార్యకర్తలు సబ్‌ప్లాన్ నిధులు ద్వారా వివిధ ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన పెంపొందించుకోవాలని వారన్నారు.

**ఈ బడ్జెట్ విశ్లేషణ సదస్సులో లాంప్ డైరక్టర్ కొండపల్లి సాల్మన్ పాల్, రాష్ట్ర కోఆర్డినేటర్ ఎం. హేమలత, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చంద్ర నాయక్, శంకర్ నాయక్, బడ్జెట్ వాచ్ జిల్లా కమిటీ సభ్యులు కూరపాటి నిర్మల, రజిని, కనకదుర్గ మరియు వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.** *

# దళిత గిరిజనులకు ఆర్థిక న్యాయం చేకూర్చాలి

**- అల్లడి దేవకుమార్**




**ఏలూరు లోని లేడీస్ క్లబ్ నందు దళిత గిరిజనులకు ఆర్థిక న్యాయం చేకూర్చే లక్ష్యంతో రూపొందించిన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని దళిత గిరిజన బడ్జెట్ వాచ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ అన్నారు.**

దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ఏలూరు జిల్లా సమావేశం జిల్లా కన్వీనర్ సింగవరపు జ్యోతి అధ్యక్షతన జరిగింది. అల్లాడి దేవకుమార్ మాట్లాడుతూ సబ్ ప్లాన్ చట్టం అమలును సమీక్షించి మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2023వ సంవత్సరంలో విడుదల చేసిన జి.ఒ.ఎం.ఎస్.నం. 91 అమలుకు కార్యాచరణ రూపొందించి చర్యలు తీసుకోవాలని కోరారు. దళిత గిరిజనులు సమాజంలోని ఇతర వర్గాలకు అభివృద్ధిలో అంతరాలను తగ్గించి వారికి ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే పథకాలను రూపొందించి ఖర్చు చేయాలని కోరారు. దళిత, గిరిజన నాయకులు కార్యకర్తలు సబ్ ప్లాన్ నిధుల ద్వారా వివిధ ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన పెంచుకోవాలని వారన్నారు. **ఈ బడ్జెట్ విశ్లేషణ సదస్సులో ఆర్. మణిసింగ్, ఎం. అజయ్‌బాబు, ఎం. సంతోష్ కుమార్, రిటైర్డ్ జెడి., ప్రసాద్, డి. వెంకటేశ్వరరావు, అంబేద్కర్ మత్తె బాబి, జైపాల్, లక్ష్మి కుమారి, డిబిఆర్‌సి ప్రతినిధులు జి. ఝాన్సీరాణి, బి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.** *

## సబ్‌ప్లాన్ నిధులు 100 శాతం ఖర్చు చేయాలి

– అల్లడి దేవకుమార్



బాపట్ల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి బడ్జెట్లో కేటాయించిన నిధులు వంద శాతం ఖర్చు చేసి ఆయా వర్గాల జీవన ప్రమాణాల ం మెరుగు పరచాలని దళిత, గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ అన్నారు. సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో అట్టడుగున ఉన్న రెండు వర్గాల అభ్యున్నతికి బడ్జెట్లో నిధుల కేటాయింపు పెంచాల న్నారు. మౌలిక వసతుల కల్పన, సంక్షేమానికి కేటాయించిన నిధుల వివరాలు సామాన్య ప్రజలు తెలుసుకోవాలన్నారు. నాయకులు కిరణ్, మోహనకుమార్, మోజెస్ రాజు, శ్రీను, రాజారావు, కిరణ్, శంకరప్రసాద్, రోజన్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ✱

## బడ్జెట్ అనేది ప్రతి మనిషి జీవితంలో ముఖ్యమైన అంశం

– ఎం. చిన్నప్ప




నరసరావుపేట

దళిత, గిరిజన బడ్జెట్‌వాచ్ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 2026–27 బడ్జెట్‌పై విశ్లేషణ నరసరావుపేట పట్టణంలో నాలుగవ తరగతి ఉద్యోగుల భవనం మీటింగ్ హాల్‌లో నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా కన్వీనర్ మల్లెల చిన్నప్ప అధ్యక్షత వహించారు.

**దళిత, గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎం. హేమలత మాట్లాడుతూ** బడ్జెట్ అనేది కేవలం మేధావులు, విద్యావేత్తలు చర్చించే అంశం మాత్రమేకాకుండా, ప్రతి మనిషి జీవితంతో ముడిపడి ఉన్న అత్యంత కీలకమైన అంశమని పేర్కొన్నారు. సామాన్య ప్రజలు, ముఖ్యంగా దళిత, గిరిజన వర్గాలు బడ్జెట్‌ను తమకు సంబంధం లేని విషయంగా భావించడం ఆందోళనకరమన్నారు. దళిత గిరిజన కోణంలో బడ్జెట్ అంటే ఇళ్ల నిర్మాణం, ఇళ్ళ స్థలాలు, రహదారులు, విద్యుత్, డ్రైనేజి, పాఠశాలలు వంటి మౌలిక వసతుల కోసం ప్రభుత్వం ఎంత కేటాయిస్తుంది, ఆ నిధులు ఎలా వినియోగం అవుతున్నాయనే విషయాలు ప్రజలు తప్పనిసరిగా తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. డా॥బి.ఆర్. అంబేద్కర్ పిలుపునిచ్చిన విధంగా 'బోధించు' అనే సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు బడ్జెట్ వాచ్ ఆధ్వర్యంలో చర్చలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు-ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

**హ్యాండ్స్ ఆఫ్ కాంపర్షన్ డైరెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ,** కేంద్ర బడ్జెట్‌లో దళిత, గిరిజన వర్గాల అభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు. కేటాయింపులు పెరిగినట్లు చూపించినప్పటికీ, వాస్తవంగా అవి సరిపడవని, అనేక సందర్భాల్లో నిధుల వినియోగం సమర్థవంతంగా జరగడం లేదన్నారు.

**ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్. రాష్ట్ర అధ్యక్షుడు అడపా మోహన్, శ్రీనివాసరావు, లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నాయక్, ఎస్ఎస్‌వి సంస్థ ప్రతినిధి రవి, దళిత గిరిజన నాయకులు, డిబిఆర్‌సి ప్రతినిధులు తోకల సాంబయ్య, కోటిరత్నం గడ్డిపర్తి, సామాజిక కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.** ⁕

## బడ్జెట్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిద్దాం

- ఎం. హేమలత




దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ఆధ్వర్యంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల 2026-27 బడ్జెట్‌పై విశ్లేషణ సభ బుధవారం ఒంగోలు లోని మల్లయ్యలింగం మీటింగ్ హాల్లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ జిల్లా కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎం. హేమలత మాట్లాడుతూ, బడ్జెట్ అనేది కేవలం మేధావులు, విద్యావేత్తలు చర్చించే అంశం మాత్రమే కాకుండా, ప్రతి మనిషి జీవితంతో ముడిపడి ఉన్న అత్యంత కీలకమైన అంశమని పేర్కొన్నారు. సామాన్య ప్రజలు, ముఖ్యంగా దళిత గిరిజన వర్గాలు బడ్జెట్‌ను తమకు సంబంధం లేని విషయంగా భావించడం ఆందోళనకరమన్నారు. కానీ వ్యక్తిగత మరియు సామాజిక అభివృద్ధి, జీవన ప్రమాణాల మెరుగుదల అన్నీ బడ్జెట్‌తోనే సంబంధం కలిగి ఉండాయని ఆయన స్పష్టం చేశారు.

దళిత గిరిజన కోణంలో బడ్జెట్ అంటే ఇళ్ల నిర్మాణం, ఇళ్ల స్థలాలు, రహదారులు, విద్యుత్ డ్రైనేజీ, పాఠశాలలు వంటి మౌలిక వసతుల కోసం ప్రభుత్వం ఎంత కేటాయిస్తోంది, ఆ నిధులు ఎలా వినియోగం అవుతున్నాయనే విషయాలు ప్రజలు తప్పనిసరిగా తెలుసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పిలుపునిచ్చిన విధంగా "బోధించు" అనే సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు బడ్జెట్‌వాచ్ ఆధ్వర్యంలో చర్చలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కరవధి సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో దళిత, గిరిజన వర్గాల అభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు. కేటాయింపులు పెరిగినట్లు చూపించినప్పటికీ, వాస్తవంగా అవి సరిపడవని, అనేక సందర్భాల్లో నిధుల వినియోగం సమర్థవంతంగా జరగడం లేదని పేర్కొన్నారు.

కుల వివక్షత పోరాట సమితి జిల్లా కార్యదర్శి కె. రఘురాం మాట్లాడుతూ, బడ్జెట్‌లోని సంక్షేమ పథకాలు భూమి స్థాయిలో ఎలా అమలు అవుతున్నాయి, వాటి ద్వారా లబ్ధిదారులకు నిజంగా ప్రయోజనం కలుగుతోందా అనే అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాల్లో లోపాలను సవరించి దళిత, గిరిజన వర్గాల అభివృద్ధికి స్పష్టమైన కార్యాచరణ ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యానాది సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తిరువీధుల శ్రీను, దళిత నాయకులు యతం మోజెస్ రాజు, బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గుదే రాజారావు, భీమ్ ఆర్మీ ప్రతినిధి కిరణ్, ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకుడు మోహన కుమార ధర్మ, గిరిజన నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్, మాలమహానాడు శీలం రోజన్ బాబు, డిబిఆర్‌సి ప్రతినిధులు వేము భగవాన్ దాస్, ఎన్. శ్రీలత, ఆనంద్ చక్రవర్తి, సామాజిక కార్యకర్తలు, ప్రజా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ⁕

నీ బానిసత్వాన్ని నీవే పోగొట్టుకోవాలి. అందుకే దేవుడి మీదగానీ, మహానుభావుల మీదగానీ ఆధారపడవద్దు. - డా॥ బి. ఆర్. అంబేద్కర్




# వేస్ట్ పిక్కర్లు సంఘటిత శక్తిగా మారి తమ హక్కులను సాధించుకోవాలి

**- అల్లడి దేవకుమార్**



వేస్ట్ పిక్కర్లు మరియు హెయిర్ పిక్కర్లు సంఘటిత శక్తిగా మారి తమ హక్కులను సాధించుకోవాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ డైరక్టర్ అల్లడి దేవకుమార్ పిలుపునిచ్చారు. గోరంట్లలోని డి-స్వేర్ కన్వెన్షన్ హాల్ నందు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో "రాష్ట్ర స్థాయి వేస్ట్ పిక్కర్ల సదస్సు" జరిగింది. ఈ సదస్సుకు డిప్యూటి డైరక్టర్, ప్రోగ్రామ్స్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్ అధ్యక్షత వహించారు.

**ముఖ్య అతిధులుగా దేవకుమార్ మాట్లాడుతూ** ఎందుకూ పనికిరావని బయట పడవేసిన చెత్త, ప్లాస్టిక్ వస్తువులను సేకరించి వాటిని పునర్వినియోగించడానికి కృషి చేస్తున్న వేస్ట్ పిక్కర్లకు సమాజం ఎంతో రుణపడి ఉందని, వేస్ట్ పిక్కర్లు తమ పిల్లలను వారితోపాటు వేస్ట్ సేకరించడానికి తీసుకువెళ్ళకుండా పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేయడానికి తల్లిదండ్రులు కృషి చేయాలని అన్నారు.

**డిప్యూటి డైరక్టర్, ప్రోగ్రామ్స్ చుక్కా శామ్యూల్ అనిల్ కుమార్ మాట్లాడుతూ** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సామాజిక భద్రత పథకాలను సద్వినియోగం చేసుకొని వారి కుటుంబాలు అభివృద్ధి చెందాలని, పిల్లలు చదువుకోవడం వలన సమాజంలో గౌరవం వస్తుందని, అందువలన మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఉచిత విద్య ద్వారా పిల్లలను ఉన్నతమైన విద్యను అందించాలని, అప్పుడు మాత్రమే గౌరవం వస్తుందని వారన్నారు.

గుంటూరు **జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ సూరింటెండెంట్ శ్రీమతి ఎ. పద్మావతి మాట్లాడుతూ** ఎస్టీలకు ఎస్టీ కార్పొరేషన్ ద్వారా పలు రకాల పథకాలు ఉన్నాయని, ఆ పథకాలను ఉపయోగించుకొని అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని, తద్వారా మీ జీవితాలలో, మీ జీవన విధానములో మార్పులు వస్తాయని, దానికి మీరు మీవంతు కృషి చేసి కార్పొరేషన్ ద్వారా రుణాలు పొంది అభివృద్ధి చెందాలని వారన్నారు.

**మెప్మా ఐ.బి., డి. హనుమా నాయక్ మాట్లాడుతూ** వేస్ట్ మరియు హెయిర్ పిక్కర్లు డ్వాక్రా గ్రూపుల్లో ఉన్న వారికి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని, ఇంకా ఎవరైనా గ్రూపులలో లేకపోతే గ్రూపులలో జాయిన్ అవ్వాలని, అదేవిధంగా ప్రస్తుతం పిఎమ్ స్వానిధి పథకం ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నామని, దానికి మీరు దరఖాస్తు చేసుకున్నవారికి తప్పకుండా రుణాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సదస్సులో ఎన్టీఆర్ జిల్లా కోఆర్డినేటర్ జామి రమాదేవి, మల్లెల చిన్నప్ప, బి. రమేష్, వి. రవితేజ, భగవాన్‌దాస్, శ్రీలత, సురేష్, రాష్ట్ర వ్యాప్తంగా 150 మంది వేస్ట్ పిక్కర్లు మరియు హెయిర్ పిక్కర్లు పాల్గొన్నారు. •






## సంచార జాతుల సమ్మేళనం

## గౌరవప్రదమైన వృత్తి- స్థిర నివాసంతో
# అభివృద్ధి వైపు ముందడుగు

**సంచార జాతులు స్థిర నివాసం ఏర్పరచుకోవడం ద్వారానే వారు అభివృద్ధిని సాధించడానికి అవకాశాలుంటాయని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ అన్నారు.** స్థానిక గుంటూరు గోరంట్లలోని డి-స్వేర్ కన్వెన్షన్ మీటింగ్ హాల్‌లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో **"సంచార జాతుల రాష్ట్ర స్థాయి సమ్మేళనం"** డిబిఆర్‌సి జిల్లా కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అధ్యక్షతన జరిగింది.



**ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవకుమార్ మాట్లాడుతూ** జీవనోపాధుల కోసం తరచూ వివిధ ప్రాంతాలకు కుటుంబ సమేతంగా వెళ్ళడం వలన పిల్లల విద్యాభివృద్ధికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని, ప్రభుత్వం నివేశ స్థలాలు ఇచ్చి గృహ నిర్మాణ పథకాలను ఉపయోగించుకొని తమ సొంత ఇంటి కలలను నెరవేర్చుకోవాలని, తరతరాలుగా వస్తున్న ఆచారం, సాంప్రదాయాల ప్రకారం ఉన్న భిక్షాటనకు ముగింపు పలకాలని, ప్రత్యామ్నాయ జీవనోపాధులకు కృషి చేయాలని, పిల్లలను యాచనకు తీసుకువెళ్ళడం, బాల్య వివాహాలు చేయడం చట్ట విరుద్ధమని, ప్రభుత్వం నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ పాఠశాలలో, హాస్టల్స్‌లో పిల్లలను చేర్చి విద్య అవకాశాలను అందిపుచ్చుకోవాలని వారన్నారు.



**డిబిఆర్‌సి సంస్థ డిప్యూటీ డైరక్టర్ ప్రోగ్రామ్స్ చుక్కా శామ్యూల అనిల్ కుమార్ మాట్లాడుతూ** భిక్షాటనను నిరోధించడం, అత్యంత అవసరమని, ఈ సమాజంలోని వెనుకబడిన వర్గాల కోసం నైపుణ్యాలను బలోపేతం చేయడం, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను కల్పించడం, అలాగే పిల్లల విద్యను ప్రోత్సహించడం వంటి కీలక అంశాలను ప్రస్తావించారు. అలాగే సంచార జాతుల సామాజిక, ఆర్థిక, ఆరోగ్య, అభివృద్ధి కోసం ప్రభుత్వం మరియు సంబంధిత సంస్థల సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని, ఆయా వర్గాలకు స్థిరమైన జీవనోపాధులు కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి, ఆ వర్గాలకు సంక్షేమం, అభివృద్ధి, రక్షణ కోసం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి వారి అభివృద్ధికి కృషి చేయాలని వారన్నారు. **ఈ సమ్మేళనంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎం. హేమలత, ఎన్టీఆర్ జిల్లా కోఆర్డినేటర్ జామి రమాదేవి, బందెల రమేష్, కూరపాటి నిర్మల, భగవాన్ దాస్, తోకల సాంబయ్య, గడిపర్తి కోటిరత్నం, కుంభ కనకదుర్గ మరియు వివిధ జిల్లాల నుండి సంచార జాతులు, కమ్యూనిటీ నాయకులు 175 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.** *





# సంఘ నాయకుల శిక్షణా కార్యక్రమము

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో 24-02-2026న డీ-స్వేర్ కన్వెన్షన్ హాల్‌లో సంఘ నాయకుల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.**



ఈ కార్యక్రమానికి **డిబిఆర్‌సి ఎగ్జిక్యూటివ్ సెక్రటరి అల్లడి దేవకుమార్** ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మిరియాల నళిని మరియు మాతంగి హేమలత ఫెసిలిటేటర్లుగా వ్యవహరించారు. మొత్తం 50 మంది సంఘ నాయకులు పాల్గొని తమ పరిచయాలతో పాటు కమ్యూనిటీకి చేసిన సేవలను పంచుకున్నారు.

**నళిని నాయకుడి లక్షణాలను గురించి వివరించారు.** నాయకుడనేవాడు నమ్మకం, సమయపాలన, నిజాయితీ, బాధ్యత, సృజనాత్మకత వంటి లక్షణాలు కలిగి వుంటాడని తెలియజేసి, వాటిపై అవగాహన కల్పించారు. నాయకులు సమస్యలను గుర్తించడం, విశ్లేషించడం మరియు పరిష్కారం దిశగా ముందుండాలని సూచించారు.



**హేమలత గారు మాట్లాడుతూ** నాయకుడు కమ్యూనిటీలో నమ్మకం కలిగేలా పనిచేయాలని, సమయపాలనతో అధికారులతో సమన్వయం చేసుకోవాలని వివరించారు.

**భగవాన్‌దాస్ మాట్లాడుతూ** సామాజిక అసమానతలు, రాజ్యాంగంలోని సమానత్వ హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా నాయకులను 5 గ్రూపులుగా విభజించి, డిఆర్‌డిఎ, మెప్మా, బ్యాంకులు, కలెక్టర్ కార్యాలయం, పంచాయితీ, ఎమ్మార్వో వంటి విభాగాలకు సంబంధించిన సమస్యలను చర్చించి, వినతిపత్రాలు తయారు చేయించారు. ఈ ప్రక్రియ ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి ఎలా తీసుకువెళ్ళాలో ప్రాక్టికల్‌గా నేర్పించారు. టీం వర్క్ ప్రాముఖ్యతను వివరించి, థ్రెడ్ యాక్టివిటీ ద్వారా సహకారం, ఓర్పు, పరస్పర వినికిడి వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేశారు.



ఈ శిక్షణ ద్వారా నాయకులు కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్య పరిష్కార విధానాలు, ప్రభుత్వ అధికారులతో ఎలా వ్యవహరించాలో స్పష్టమైన అవగాహన పొందారు. ఈ కార్యక్రమం నాయకుల్లో ఆత్మవిశ్వాసం పెంచి, కమ్యూనిటీ నాయకత్వాన్ని బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషించింది. *



దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్



### వరల్ట్ ఎన్జీఓడే సందర్భంగా.. 'డిబిఆర్‌సి & ల్యాంప్'ల ఆధ్వర్యంలో

# ఉమ్మడి గుంటూరు జిల్లా స్వచ్ఛంద సంస్థల సమావేశం

**ఈ సమావేశాన్ని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ మరియు ల్యాంప్ సంస్థ కలిసి గుంటూరు జిల్లా గోరంట్లలోని డిబిఆర్‌సి ప్రధాన కార్యాలయములో నిర్వహించారు.** ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం జిల్లా స్థాయి ఎన్జీఓ ఫోరం ఏర్పాటుపై చర్చించడం. ఈ ఫోరం ద్వారా సంస్థల మధ్య సహకారం, జ్ఞాన మార్పిడి, న్యాయ పరమైన అవగాహన మరియు నిధుల అవకాశాలు పెంపొందించుకోవడం.

సమావేశంలో వివిధ ఎన్జీఓలు సిబిఓలు మరియు సివిల్ సొసైటి సంస్థలు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు. సిఎస్ఆర్ అవకాశాలను వినియోగించుకోవడం, సంస్థల సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం, కలిసికట్టుగా పనిచేయడం అవసరమని పలువురు సూచించారు. గత 30 సంవత్సరాల్లో ఎన్జీఓల మార్పులు మరియు భవిష్యత్తులో సుస్థిర అభివృద్ధి ఆవశ్యకతపై చర్చ జరిగింది.

సీడ్స్ సంస్థకు చెందిన రోషన్ గారు ఎన్జీఓల మధ్య సమాచార లోపాన్ని తగ్గించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. "ఇన్‌క్లూజన్ ద్వారా గౌరవాన్ని పునరుద్ధరించడం" అనే థీమ్ ప్రాముఖ్యతను వివరించారు. డిబిఆర్‌సి సంస్థ ప్రతిపాదించిన ఫోరం ద్వారా పరస్పర సహకారం మరియు సమాచారం పంచుకోవడం ఫోరం యొక్క ప్రధాన లక్ష్యం.

సమావేశంలో పాల్గొన్న వారికి స్మారక చిహ్నాలు అందజేయగా ముఖ్య అతిధులను సన్మానించారు. చివరిగా, గుంటూరు ఎన్జీఓ ఫోరం ఏర్పాటుకు కోర్ టీమ్ సభ్యులను ఎంపిక చేశారు. సమావేశం సమిష్టిగా పనిచేసి జిల్లా స్థాయి ఎన్జీఓ వ్యవస్థను బలోపేతం చేయాలనే సంకల్పంతో ముగిసింది. ✱




సీనియర్ ఎన్జీఓ నాయకులు, 'సీడ్స్' వ్యవస్థాపకులు డి. రోషన్ కుమార్ గారిని వివిధ ఎన్జీఓల ప్రతినిధులు ఘనంగా సన్మానించిన దృశ్యం

# వేస్ట్ పిక్కర్స్ జీవనోపాధి బలోపేతానికి రిక్షాలు, బల్లబండ్లు మరియు ఇతర ఉపాధి సామాగ్రి పంపిణీ




వేస్ట్‌పిక్కింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్న మహిళల జీవనోపాధులను బలోపేతం చేసే లక్ష్యంతో డిబిఆర్‌సి ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న **విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఐ.ఎ.ఎస్.** గారి చేతుల మీదుగా 42 మంది మహిళలకు అల్యూమినియం పాత్రలు, చీపుర్లు, ప్లాస్టిక్ సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. మహిళల జీవన పరిస్థితులు మరియు ఉపాధి అవసరాల గురించి వారితో ఆప్యాయంగా మాట్లాడారు. కార్యక్రమంలో డిబిఆర్‌సి డిప్యూటి డైరక్టర్ సి.హెచ్. అనిల్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్ ఎల్. నిఖిల, నగర కోఆర్డినేటర్లు అజయ్, గురునాథ్, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




తెనాలిలోని మున్సిపాలిటి కార్యాలయంలో డిబిఆర్‌సి ఆధ్వర్యంలో వేస్ట్ పిక్కర్లు, ప్రభుత్వ అధికారుల ముఖాముఖి కార్యక్రమం నిర్వహించబడింది. అనంతరం **తెనాలి మండల తహసీల్దార్ & ఎంఆర్‌ఓ శ్రీ గోపాలకృష్ణ, మున్సిపాలిటి హెల్త్ ఆఫీసర్ శ్రీ ఎం.ఎస్. బాబు, తెనాలి మండల ఎంపీడీఓ శ్రీమతి అత్తోట దీప్తి, డీఆర్‌డీఏ డ్వాక్రా ఏపీఎం శ్రీమతి జయశ్రీ, ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీమతి విజయ గౌరి** గార్ల చేతుల మీదుగా డిబిఆర్‌సి ఆధ్వర్యంలో వేస్ట్ పిక్కర్లకు బల్లబండ్లను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో డిబిఆర్‌సి డిప్యూటి డైరక్టర్ శామ్యూల్ అనిల్‌కుమార్, జిల్లా కోఆర్డినేటర్ ఎమ్. చిన్నప్ప, ఆనంద్ శామ్యూల్, ఓఎల్‌సి టీచర్లు షాహినా, హవీలా, కృప తదితరులు పాల్గొన్నారు.




వేస్ట్ పిక్కింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్న మహిళల జవనోపాధులను బలోపేతం చేసే లక్ష్యంతో డిబిఆర్‌సి ఆధ్వర్యంలో నరసరావుపేట లోని పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన **జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి సంజనాసిన్హా ఐ.ఎ.ఎస్.** గారి చేతుల మీదుగా 10 మంది మహిళలకు 3 చక్రాల రిక్షాలు, తోపుడు బండ్లు ఉచితంగా పంపిణీ చేశారు. మహిళల జీవన పరిస్థితులు మరియు ఉపాధి అవసరాల గురించి వారితో మాట్లాడారు. డిబిఆర్‌సి జిల్లా కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, ఏరియా కోఆర్డినేటర్లు తోకల సాంబయ్య, జి. కోటిరత్నం తదితరులు పాల్గొన్నారు.




వేస్ట్ పిక్కర్స్, హెయిర్ పిక్కర్స్ మరియు ఇతర కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న మహిళల జీవనోపాధులను బలోపేతం చేసే లక్ష్యంతో డిబిఆర్‌సి ఆధ్వర్యంలో గుంటూరు కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన **గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా ఐ.ఎ.ఎస్.,** గారు మహిళలకు ఉచితంగా 3 చక్రాల రిక్షాలు, తోపుడు బండ్లు, అల్యూమినియం పాత్రలను పంపిణీ చేశారు. మొత్తం 72 మంది మహిళలకు జీవనోపాధి సాధనాలను అందజేసి, వారి సమస్యలను మరియు జీవన పరిస్థితులను గురించి ఆప్యాయంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ అల్లడి దేవకుమార్, డిప్యూటి డైరక్టర్లు చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, జగనా నాగలక్ష్మి, జిల్లా కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.




డిబిఆర్‌సి ఆధ్వర్యంలో విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన **జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీషా ఐఎఎస్** గారి చేతుల మీదుగా 30 మంది మహిళలకు అల్యూమినియం పాత్రలు ఉచితంగా పంపిణీ చేశారు. మహిళల జీవన పరిస్థితులు మరియు ఉపాధి అవసరాల గురించి వారితో మాట్లాడి ప్రభుత్వం తరుపున కూడా వారికి తగిన సహాయం అందించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. డిప్యూటి డైరక్టర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, జిల్లా కోఆర్డినేటర్ జె. రమాదేవి, నగర కోఆర్డినేటర్లు బందెల రమేష్, అనిత, ప్రవల్లికలు పాల్గొన్నారు.




ప్రకాశం జిల్లా, దర్శి మండలం, మండల పరిషత్ కార్యాలయంలో దర్శి డిబిఆర్‌సి కన్వీనర్ గుంటూరు నాగమణి అధ్యక్షతన వేస్ట్ పిక్కర్లకు తోపుడుబండ్లు మరియు బల్ల బండ్ల పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన **మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి పి. కల్పనా** గారి చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది.




డిబిఆర్‌సి ఆధ్వర్యంలో

# మహిళా హక్కుల వారోత్సవాలు

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం మహిళా దినోత్సవం ఎంతో ఘనంగా, విస్తృతంగా నిర్వహించబడింది. మార్చి 2వ తేది నుండి 8వ తేది వరకు వారోత్సవాల రూపంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.**

సంస్థ పనిచేస్తున్న 8 జిల్లాలు, 32 మండలాలు, 73 ప్రాంతాల్లో విభిన్న కార్యక్రమాలు నిర్వహించారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, కమ్యూనిటీలు మరియు జిల్లా పరిషత్ హైస్కూల్స్‌లలో ఆడపిల్లలు మరియు మహిళలకు చట్టపరమైన హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వారికి అవసరమైన జ్ఞానం అందించారు. రాష్ట్ర, జిల్లా మరియు మండలాల స్థాయి అధికారుల చేతుల మీదుగా మహిళల హక్కులకు సంబంధించిన సమాచార ఫ్లెక్సీలు మరియు పోస్టర్లను విడుదల చేయించారు. ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ చేతుల మీదుగా మహిళా దినోత్సవ పోస్లర్లను ఆవిష్కరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ వారోత్సవాల్లో భాగంగా మహిళా సమస్యలపై చైతన్యం కలిగించే విధంగా స్కిట్స్ నిర్వహించబడగా, గుంటూరు లోని లాడ్జ్ సెంటర్ వద్ద అంబేడ్కర్ విగ్రహం వద్ద మహిళల హక్కుల పరిరక్షణకు మద్దతుగా మానవహారం నిర్వహించడం జరిగింది, వారం రోజుల కార్యక్రమాల ద్వారా మొత్తం 7800 మందికి పైగా మహిళలకు మహిళా హక్కుల



**పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ శ్రీమతి రాయపాటి శైలజ**

ం, చట్టపరమైన రక్షణలు, సమానత్వం వంటి అంశాలపై అవగాహన కల్పించబడింది. ముగింపు కార్యక్రమంలో భాగంగా మార్చి 8న డిబిఆర్‌సి రాష్ట్ర కార్యాలయంలో వివిధ రంగాల్లో విశిష్టంగా సేవలందించిన 100 మంది మహిళలను ఘనంగా సత్కరించడం ద్వారా వారి కృషిని గౌరవించారు. **ఈ వారోత్సవాల ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, సమాజంలో వారి హక్కుల పరిరక్షణకు ఒక బలమైన వేదికగా నిలిచింది.** *












మహిళల హక్కులు, రక్షణ చట్టాలపై డిబిఆర్‌సి రూపొందించి, ప్రచురించిన 5 రకాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న
ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీశ ఐ.ఎ.ఎస్., మరియు బాపట్ల జిల్లా కలెక్టర్ శ్రీ వినోద్‌కుమార్ ఐ.ఎ.ఎస్.






# వాతావరణ మార్పులు, వ్యర్థాల నిర్వహణ మరియు రీసైక్లింగ్ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు




**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ తిరుపతి జిల్లా కోఆర్డినేటర్ తేజ ఆధ్వర్యంలో అర్బన్ తిరుపతి లోని 10 పాఠశాలల్లో వాతావరణ మార్పులు, వ్యర్థాల నిర్వహణ మరియు రీసైక్లింగ్ యొక్క ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.** ఈ సదస్సులలో పెరుగుతున్న పట్టణీకరణ వల్ల గాలి, నీరు కాలుష్యం, వాహనాల కాలుష్యం, కాంక్రీట్ జంగిల్స్‌గా పట్టణాలు, నగరాలు మారిపోవడం, వృక్ష సంపద తగ్గిపోవడం తదితరాలు ఉష్ణోగ్రతల పెరుగుదలకు కారణం అవుతున్నాయన్నారు. పలు రసాయన, సాధారణ పరిశ్రమలు కారణంగా భూమి, నీరు, వాయు కాలుష్యం ఎలా జరుగుతోందో వివరించారు.

విపరీతమైన ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణం నాశనం అవుతోంది. పారేసిన ప్లాస్టిక్ భూమిలో కరగకుండా ఎన్నో ఎళ్లు అలాగే ఉంటూ వర్షపు నీరు భూమిలోకి ఇంకకుండా అడ్డుపడుతోందని, తద్వారా భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని విద్యార్థులకు చెప్పడం జరిగింది. పాస్టిక్ వాడకం తగ్గించాలని, ఆ వ్యర్థాలను పారేయకుండా రీసైక్లింగ్ చేసుకుని తిరిగి ఉపయోగించుకోవాలన్నారు. **డిబిఆర్‌సి ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ అవగాహనా సదస్సులలో విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. 10 పాఠశాలల్లో కలపి మొత్తం 667 విద్యార్థులకు ఆయా అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. తిరుపతి కోఆర్డినేటర్ తేజశ్రీ కార్యక్రమాలను సమన్వయం చేశారు.** *




సైన్స్ సెంటర్‌ను సందర్శించిన తిరుపతిలోని ఓఎల్‌సి బాల బాలికలు



విద్య అనేది అణగారినవారి ఆయుధం. - డా॥ బి. ఆర్. అంబేద్కర్




డిబిఆర్‌సి ఆధ్వర్యంలో తిరుపతిలో వేస్ట్ పిక్కర్లకు ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ ఉచిత పథకాలు ఆధార్ కార్డు అందరికీ ఉండాలని, మొబైల్ నంబరుకు లింక్ అయి వుండాలని వివరించారు. సామాజిక భద్రతా పెన్షన్, ఆరోగ్య భీమా మరియు ఇతర సామాజిక భద్రతా పథకాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. ప్రభుత్వం ఉచితంగా అందించే గృహ నిర్మాణ పథకాలు, ఉచిత విద్య, స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, ఉచిత గ్యాస్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలను గురించి మొత్తం **415** మందికి అవగాహన కల్పించడం జరిగింది.




డిజిటల్ మరియు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సులు నిర్వహించి, మొత్తం **393** వేస్ట్ పిక్కర్లకు అవగాహన కల్పించడం జరిగింది.



బాపట్ల జిల్లా, చీరాలకు చెందిన వేస్ట్ పిక్కర్లకు ప్రత్యామ్నాయ జీవనోపాధుల కొరకు
డిబిఆర్‌సి సమకూర్చిన సామాగ్రిని పంపిణీ చేస్తున్న చీరాల ఆర్డీఓ శ్రీ చంద్రశేఖర్ నాయుడు

## డిబిఆర్‌సి తోడ్పాటుతో..

# మౌలిక వసతుల ను సాధించుకున్న గిరిజనులు

**ప్రాంతం: మేడికొంటూరు మండలం, గుంటూరు జిల్లా • పరిష్కరించబడ్డ సమస్యలు: రహదారి, త్రాగునీరు**



**గుంటూరు జిల్లా మేడికొండూరు మండలంలోని యడ్లపాటి వెంకటరావు కాలనీ అనేక సంవత్సరాలుగా మౌలిక వసతుల సమస్యలతో ఇబ్బందులు పడుతున్న చెంచులు మరియు యానాదులు ప్రధానంగా కూలి పనులపై ఆధారపడి జీవిస్తున్న ఈ కాలనీలో రవాణా, త్రాగునీరు వంటి కీలకమైన సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు.**

కాలనీకి చేరుకునే ప్రధాన రహదారికి అడ్డంగా వాగు ప్రవాహం వల్ల వర్షాకాలంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయేవి. పిల్లలు, పెద్దలు వాగు దాటేటప్పుడు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. అత్యవసర సమయాల్లో అంబులెన్సు కాలనీలోకి రాలేకపోవడం, గర్భిణీలు ఆసుపత్రికి చేరడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడం వంటి సమస్యలు ప్రజల జీవితాలను కష్టతరం చేశాయి. అంతేకాకుండా రక్షిత త్రాగునీటి సదుపాయం లేకపోవడం మరొక ప్రధాన సమస్యగా నిలిచింది.

స్థానిక సంఘ నాయకుల ద్వారా ఈ పరిస్థితిని తెలుసుకున్న డిబిఆర్‌సి తక్షణమే స్పందించింది. స్థానికులతో కలసి ఎంఆర్ఓ, ఎంపీడీఓ వంటి అధికారులకు సమస్య తీవ్రతను వివరించి వారిని ప్రత్యక్షంగా పరిశీలించవలసిందిగా పలుమార్లు విజ్ఞప్తి చేసింది. ప్రజలకు అధికారులకు మధ్య నేరుగా సమావేశాలు నిర్వహించి వారి సమస్యల ను వినిపించింది. స్థానిక పరిస్థితులను సమగ్రంగా అర్థం చేసుకొని సమస్యల పరిష్కారానికి సమగ్రమైన చర్యలు చేపట్టింది. డిబిఆర్‌సి చొరవతో నూతన రహదారి నిర్మాణ పనులు ప్రారంభించబడ్డాయి. త్రాగునీటి పైప్‌లైన్ వ్యవస్థ ఏర్పాటు చేయబడింది. తద్వారా కాలనీ ప్రజలకు దీర్ఘకాలంగా ఎదురవుతున్న ప్రధాన సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించింది.

అంతేకాకుండా డిబిఆర్‌సి స్థానిక ప్రజలకు సామర్ధ్యాలను మెరుగుదలకై ఏ సమస్యలను ఏ అధికార్ల దగ్గరకు తీసుకెళ్ళాలి, అధికారులతో ఎలా మాట్లాడాలి, వినతిపత్రాలు ఎలా ఇవ్వాలి, ప్రభుత్వ గ్రీవెన్స్ వ్యవస్థలను ఎలా వినియోగించుకోవాలి వంటి అంశాలపై అవగాహన కల్పించింది. దీంతో ప్రజల్లో తమ హక్కులపై చైతన్యం, ఆత్మవిశ్వాసం పెరిగింది.

డిబిఆర్‌సి నిరంతర సహకారంతోకాలనీ ప్రజలు తమ సమస్యల నుండి బయటపడగలిగారు. వారి జీవన పరిస్థితుల్లో గణనీయమైన మార్పు వచ్చింది. మౌలిక వసతుల అభివృద్ధితో పాటు సామాజిక అభివృద్ధికి మార్గం ఏర్పడింది. **క్షేత్రస్థాయిలోని సమస్యలను సమగ్రంగా అర్థంచేసుకొని వాటిపై ప్రజలను చైతన్యపరచడం, సమస్యల పరిష్కారానికి వున్న ప్రభుత్వ వ్యవస్థను సక్రమంగా వినియోగించడం ద్వారా పరిష్కారాల ను సాధించవచ్చని డిబిఆర్‌సి నిరూపించింది.** ✱



ప్రజాస్వామ్యం కేవలం పాలనా విధానం కాదు, అది జీవన విధానం. - డా॥ బి. ఆర్. అంబేద్కర్



డాబర్ ఇండియా లిమిటెడ్ సహకారంతో.. డిబిఆర్‌సి ఆధ్వర్యంలో..

# "డాబర్" కంపెనీవారి వినియోగ వస్తువుల ఉచిత పంపిణీ

**'దళిత బహుజన రిసోర్స్ సెంటర్' (DBRC) సమాజం లోని వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం 'డాబర్ ఇండియా లిమిటెడ్' (Dabur India Limited) తో భాగస్వామ్యం ఏర్పరుచుకొంది. సంస్థ యొక్క కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమం ద్వారా డాబర్ ఉత్పత్తి చేస్తున్న తేనె, జ్యూస్‌లు, సబ్బులు, షాంపూలు, క్రీములు, ఇతర వ్యక్తిగత పరిశుభ్రత వస్తువులను అందించింది.**

ఈ సామాగ్రిని ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, విశాఖపట్నం మరియు ఏలూరు జిల్లాల్లో – పాఠశాలలు, హాస్టళ్లు, పట్టణ పేద ప్రాంతాలు మరియు లక్ష్య సమాజాలలోని పిల్లలు, మహిళలు, కుటుంబాలకు నేరుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా అనేక కుటుంబాలు ప్రత్యక్ష ప్రయోజనం పొందడంతోపాటు, వ్యక్తిగత పరిశుభ్రత మరియు ఆరోగ్యంపై అవగాహన కల్పించబడింది. ఈ మానవీయ భాగస్వామ్యానికి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ వారు డాబర్ ఇండియా లిమిటెడ్‌కు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది. ✵






## వేస్ట్ పిక్కర్లకు మరియు ప్రభుత్వ అధికారులకు ముఖాముఖి సదస్సు

**తెనాలి మండలం లోని మున్సిపాలిటి ఆఫీసులోని మీటింగ్ హాల్ నందు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో వేస్ట్ పిక్కర్లకు, ప్రభుత్వ అధికారులకు ముఖాముఖి సదస్సు నిర్వహించడం జరిగింది.** ఈ కార్యక్రమానికి డిబిఆర్‌సి డిప్యూటి డైరక్టర్ చుక్కా శామ్యూల్ అనిల్ కుమార్, కన్సల్‌టెంట్ ఆనంద్ దేవిడ్, కె. కనకదుర్గ, తెనాలి మండల ఎమ్మార్వో కె.వి. గోపాల్ కృష్ణ, ఎంపిడిఒ. ఎ. దీప్తి, ఎపిఎమ్. కె. జయశ్రీ, ఐసిడిఎస్ పి. విజయ గౌరి, ఎమ్‌హెచ్ఒ ఎమ్. యేసుబాబు తదితరులు పాల్గొనడం జరిగింది.

**ఎమ్మార్వో కె.వి. గోపాల్ కృష్ణ మాట్లాడుతూ** వేస్ట్ పిక్కర్లు, హెయిర్ పిక్కర్లకు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, నివేశ స్థలాలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**డిబిఆర్‌సి డిప్యూటి డైరక్టర్ శామ్యూల్ అనిల్ కుమార్ మాట్లాడుతూ** వేస్ట్ పిక్కర్లు మరియు హెయిర్ పిక్కర్లకు జీవనోపాధుల మెరుగు పరచడానికి, వారి ఆదాయం పెంపు కోసం తెల్ల సామానులు, నాలుగు చక్రాల బండ్లు పంపిణీ చేస్తున్నామన్నారు. వేస్ట్ పిక్కర్లకు గౌరవం కలిగించే విధంగా మున్సిపాలిటిలో వర్కర్లుగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**ఐసిడిఎస్ విజయ గౌరి మాట్లాడుతూ** చిన్న పిల్లలకు పౌష్ఠికాహార అవసరం మరియు ఆరోగ్య పరిస్థితుల గురించి తెలిపారు. **ఎమ్‌హెచ్ఒ గారు మాట్లాడుతూ** వేస్ట్ పిక్కర్లకు ఈసారి మున్సిపాలిటీలో తగు స్థానాన్ని ఇస్తామన్నారు. **కార్యక్రమానికి ఓఎల్‌సీ సెంటర్ టీచర్లు కృప, షాహిన, హవీల మరియు 85 మంది వేస్ట్ పిక్కర్లు, హెయిర్ పిక్కర్లు పాల్గొనడం జరిగింది.** *




## ప్రభుత్వ అధికారులకు, వేస్ట్ పిక్కర్లకు ముఖాముఖి కార్యక్రమము

**డిబిఆర్‌సి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా నందిగామలోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో వేస్ట్ పిక్కర్లకు మరియు ప్రభుత్వ అధికారులకు మధ్య ముఖాముఖి కార్యక్రమము నిర్వహించబడింది. దీనికి జిల్లా కోఆర్డినేటర్ జామి రమాదేవి అధ్యక్షత వహించారు.**

కార్యక్రమంలో కంచికచర్ల డిప్యూటి తహసీల్దార్ శ్రీ రాజేంద్ర ప్రసాద్, నందిగామ డిప్యూటి తహసీల్దార్ శ్రీ శ్రీరాములు, నందిగామ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ ఫణి శ్రీనివాస్, నందిగామ ఎ.ఎల్.ఒ. శ్రీ శివ శంకర్ తదితర ప్రభుత్వ అధికారులు పాల్గొని సంక్షేమ, అభివృద్ధి పథకాలపై అవగాహన కల్పించారు.

సమావేశంలో పాల్గొన్న కమ్యూనిటీ ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలైన త్రాగునీరు, విద్యుత్, వీధి దీపాలు, అంగన్‌వాడీ సదుపాయం, డ్రైనేజ్, గృహవసతి మొదలైన వాటిని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన అధికారులు వాటిని పరిష్కరించడానికి సహకరిస్తామని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో 80 మంది వేస్ట్ పిక్కర్లు మరియు హెయిర్ పిక్కర్లు పాల్గొన్నారు. డిబిఆర్‌సి ప్రతినిధులు ప్రవల్లిక, రమేష్, అనితలు సమన్వయం చేశారు. *

# గుంటూరు & విశాఖలో P-4 కార్యక్రమంలో మార్గదర్శక సేవలకు ప్రభుత్వ పురస్కారం అందుకున్న డిబిఆర్‌సి







- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న పి-4 కార్యక్రమంలో మార్గదర్శిగా డిబిఆర్‌సి అందించిన సేవలకు ప్రశంసా పత్రాన్ని గుంటూరు పశ్చిమ నియోజవర్గ **ఎమ్మెల్యే శ్రీమతి గల్లా మాధవి,** గుంటూరు తూర్పు నియోజకవర్గ **ఎమ్మెల్యే శ్రీ మొహమ్మద్ నసీర్ అహ్మద్**ల చేతుల మీదుగా స్వీకరిస్తున్న **డిబిఆర్‌సి ఎగ్జిక్యూటివ్ సెక్రటరి అల్లడి దేవకుమార్.**
- విశాఖపట్నంలో గాజువాక **ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు** గారి ప్రతినిధి నుండి ప్రశంసాపత్రాన్ని స్వీకరిస్తున్న డిబిఆర్‌సి సిటీ కోఆర్డినేటర్ వై. ధనలక్ష్మి




రాజ్యాంగ విలువలను క్షేత్రస్థాయికి తీసుకువెళ్ళే బాధ్యతను స్వీకరించిన కార్యకర్తలతో డిబిఆర్‌సి బృందం

DBRC
Dalit Bahujan Resource Centre



77TH 26TH JANUARY REPUBLIC DAY

# అణగారిన వర్గాలకు చేస్తున్న సేవలకు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా 7 జిల్లాల్లో ప్రశంసా పురస్కారాలను పొందిన దళిత బహుజన రిసోర్స్ సెంటర్



డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ శ్రీ డా॥ రమేష్‌కుమార్ రావిరాల, ఐ.ఎ.ఎస్. గారి చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని స్వీకరిస్తున్న డిబిఆర్‌సి డిప్యూటి డైరక్టర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, కోఆర్డినేటర్ బందెల రమేష్



ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీష ఐ.ఎ.ఎస్. గారి చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని స్వీకరిస్తున్న డిబిఆర్‌సి ఎన్టీఆర్ జిల్లా కోఆర్డినేటర్ జామి రమాదేవి, నగర కోఆర్డినేటర్లు అనిత, ప్రవల్లిక



గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా ఐ.ఎ.ఎస్. గారి చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని స్వీకరిస్తున్న డిబిఆర్‌సి రాష్ట్ర కోఆర్డినేటర్ ఎమ్. హేమలత, ఏరియా కోఆర్డినేటర్ కూరపాటి నిర్మల



బాపట్ల జిల్లా కలెక్టర్ శ్రీ వినోద్ కుమార్, ఐ.ఎ.ఎస్. గారి చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని స్వీకరిస్తున్న డిబిఆర్‌సి బాపట్ల ఏరియా కోఆర్డినేటర్ ఎన్. శ్రీలత



ప్రకాశం జిల్లా దర్శి ఎమ్మార్వో ఎమ్. శ్రావణ్‌కుమార్ గారి చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని స్వీకరిస్తున్న డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్ జి. నాగమణి



ఏలూరు జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రిశెల్వి, ఐ.ఎ.ఎస్. గారి చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని స్వీకరిస్తున్న
డిబిఆర్‌సి ఏలూరు జిల్లా కోఆర్డినేటర్ సింగవరపు జ్యోతి, ఏరియా కోఆర్డినేటర్లు బలే సురేష్, గోసాల ఝాన్సీరాణి




తిరుపతి మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎన్. మౌర్య గారి చేతులమీదుగా
ప్రశంసా పత్రాన్ని స్వీకరిస్తున్న డిబిఆర్‌సి తిరుపతి జిల్లా కోఆర్డినేటర్ తేజశ్రీ

• నందిగామ



డిబిఆర్‌సి తోడ్పాటుతో ..

# మెరుగుపడ్డ వేస్ట్ పిక్కర్ల జీవన స్థితిగతులు

**ప్రాంతం:** నందిగామ • **పరిష్కరించబడ్డ సమస్యలు:** డ్రైనేజి, త్రాగునీరు

**బుడబుక్కల కమ్యూనిటీకి చెందిన సుమారు 135 వేస్ట్ పిక్కర్ల కుటుంబాలు గత 50 సంవత్సరాలకు పైగా నందిగామ పాత బస్టాండ్ పరిసర ప్రాంతం లోని విజయవాడ-జగ్గయ్యపేట ప్రధాన రహదారి ప్రక్కన నివసిస్తూ జీవనం సాగిస్తున్నారు.**

డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్ ప్రవల్లిక వీరి జీవన స్థితిగతులను ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగింది. వీరు చాలా కాలంగా ప్రాథమిక సదుపాయాల లేమితో అవస్థలు పడుతున్నారు. డ్రైనేజి వ్యవస్థ లేకపోవడం, వర్షపు నీరు నిలిచిపోవడం, అదేవిధంగా ఖమ్మం వైపు నుండి వచ్చే మున్నేరు కాలువ నీరు కూడా ఈ ప్రాంతంలోకి చేరడం వల్ల కాలనీ మొత్తం మురికి నీటితో నిండిపోయేది.

దీనివల్ల ఈ ప్రాంతం నివాసయోగ్యంగా కాకుండా మారి, ప్రజల దైనందిన జీవితంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలు మహిళలు మరియు వృద్ధులు ఎక్కువగా ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక ప్రజలతో కలిసి డిబిఆర్‌సి పలుమార్లు కమిషనర్ గారికి వినతిపత్రాలు సమర్పించడం జరిగింది. స్థానిక ప్రజల సమస్యలను అధికారులకు వివరంగా తెలియజేసి, తక్షణ చర్యలు తీసుకోవాలని నిరంతర ఫాలోఅప్ వల్ల ప్రభుత్వం స్పందించి, నందిగామ పాత బస్టాండ్-చెరువు బజార్ పరిసర ప్రాంతంలోని వేస్ట్ పిక్కర్ల కాలనీలో సుమారు రూ. 80 లక్షల వ్యయంతో పెద్ద డ్రైనేజి వ్యవస్థను నిర్మించింది.

వేస్ట్ పిక్కర్ల నివాస ప్రాంతంలో త్రాగు నీటి సమస్య కూడా ప్రధాన సమస్యగా ఉండేది. శుభ్రమైన త్రాగునీరు అందుబాటులో లేక ప్రజలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఉండేది. ఈ సమస్యను కూడా డిబిఆర్‌సి ద్వారా అధికారుల దృష్టికి తీసుకువెళ్ళడంతో, ప్రభుత్వం పైపు లైన్‌ల ద్వారా కృష్ణా నది నుండి త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంది. ప్రస్తుతం ఈ ప్రాంత ప్రజలకు శుభ్రమైన , సురక్షితమైన మంచినీటి వసతి డిబిఆర్‌సి కృషితో కల్పించబడింది.

**అధ్వాన డ్రైనేజి, ముంపు నీరు, అసురక్షిత త్రాగునీరు వంటి పలు సమస్యలతో కొట్టుమిట్టాడుతూ దుర్భర జీవనం సాగిస్తున్న తమ సమస్యల్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళి, పరిష్కరించినందుకు డిబిఆర్‌సికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పుడు మంచి పరిసరాల్లో నివసిస్తూ, ఆరోగ్యకరమైన జీవనం సాగిస్తున్నామని కాలనీలోని బుడబుక్కల కుటుంబాలవారు ఆనందం వ్యక్తం చేశారు.** *



# వ్యర్థాల నిర్వహణ పై వేస్ట్ పిక్కర్లకు బెంగుళూరు మోడల్

**డిబిఆర్‌సి ఆధ్వర్యంలో వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్ మరియు స్లమ్ అభివృద్ధిపై అవగాహన కోసం బెంగళూరులో నిర్వహించిన ఎక్స్పోజర్ విజిట్‌కు వేస్ట్ పిక్కర్లను తీసుకువెళ్ళడం జరిగింది. ఈ విజిట్ సందర్భంగా వారు మహోహళ్లి ప్రాంతంలోని స్క్రాప్ యూనిట్‌ను సందర్శించారు.** ప్లాస్టిక్‌ను చిన్న చిన్న చిప్స్‌గా మార్చే ప్రక్రియను పరిశీలించారు. మల్టీ లేయర్ ప్లాస్టిక్ రీసైక్లింగ్ విధానం గురించి తెలుసుకోవడం జరిగింది. ప్లాస్టిక్‌తో కుర్చీలు, టేబుళ్లు తయారుచేసే విధానం చూశారు. బి.కె. నగర్‌లో హౌసింగ్ ఇళ్ళ నిర్మాణం పరిశీలించిన తర్వాత వేస్ట్ పిక్కర్ల కోసం ఏర్పాటు చేసిన సోలార్ వ్యవస్థ గురించి తెలుసుకున్నారు. టెక్స్టైల్ రికవరీ సెంటర్‌లో పాత బట్టలను కొత్తగా మార్చే విధానం గమనించారు.

పర్యటలో భాగంగా వీరు సందర్శించిన స్క్రాప్, రీ సైక్లింగ్ సంస్థల యాజమాన్యాలు తమ అనుభవాలను, అనుసరిస్తున్న పద్ధతులను, యంత్ర పరికరాల పనితీరును వేస్ట్ పిక్కర్లకు వివరించారు. అక్కడి రాష్ట్ర ప్రభుత్వం వేస్ట్ పిక్కర్లకు ఐడి కార్డులు అందించిందని, అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారితో జరిగిన సమావేశంలో వేస్ట్ పిక్కర్ల జీవన పరిస్థితులను వివరించి, స్క్రాప్ షాప్ ద్వారా వారికి ఉపాధి, ఆదాయం మరియు మెరుగైన పని వాతావరణం కల్పించామని తెలియజేశారు. **ఈ పర్యటన ద్వారా వేస్ట్ పిక్కర్లు, సమాజ సేవ, ఉపాధి అవకాశాలపై అవగాహన పొందారు. కార్యక్రమంలో వేస్ట్ పిక్కర్లు, డిబిఆర్‌సి ప్రతినిధులు పాల్గొన్నారు.** ✸

# ప్రకాశం జిల్లా ఉద్యాన రైతుల కుప్పం పర్యటన




**ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో, డిబిఆర్‌సి సహకారంతో ప్రకాశం జిల్లాలో ఉద్యాన పంటలు సాగుచేసే ఎస్సీ, ఎస్టీ రైతులను జనవరి 20 నుండి 22 వరకు కుప్పం లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, గ్రీన్ ఆర్బిట్ పార్కులో రైతులు సాగుచేస్తున్న తోటల సందర్శనకు తీసుకువెళ్ళడం జరిగింది.** పూలు–కూరగాయలు (ఇండో–ఇజ్రాయిల్) ప్రాజక్టు ద్వారా సాగు విధానం గురించి, పంటల రక్షణ, సంరక్షణ, ఫామ్‌లో నిర్వహిస్తున్న పూలు, కూరగాయలలో అంటుగట్టే విధానం, షేడ్‌నెట్, పాలిహౌస్‌లలో డ్రిప్ విధానం గురించి శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. తర్వాత క్షేత్రస్థాయిలో గ్రామాల్లో సాగుచేస్తున్న పూలు, పండ్ల మొక్కల సాగు విధానాలు, అధిక దిగుబడి పద్ధతులు, మార్కెట్ విధానం, రైతు ఉత్పత్తి సంఘాల తరపున రైతులకు పెట్టుబడి గూర్చిన ఎన్నో విషయాలు రైతులు తెలుసుకున్నారు. డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు కార్యక్రమాలను సమన్వయం చేశారు. ✸



ఆత్మగౌరవం లేని జీవితం, జీవితం కాదు. – డా॥ బి. ఆర్. అంబేద్కర్

# వేస్టు నిర్వహణలో భాగస్వామ్యుల సామర్థ్యాలను పెంచేందుకు శిక్షకుల శిక్షణా కార్యక్రమం



**సాహస్ జీరో వేస్ట్ మేనేజ్‌మెంట్ (SZW) సంస్థ, రెస్పాన్సిబుల్ సోర్సింగ్ ఇనిషియేటివ్ మరియు ది సర్క్యులేట్ ఇనిషియేటివ్ (TCI) ల సహకారంతో 2026 మార్చి 16 నుండి 18 వరకు మెటీరియల్ రికవరీ ఫెసిలిటి (MRF) యొక్క ప్రామాణిక ప్రక్రియ మరియు నిర్వహణపై బెంగుళూరులో 3 రోజుల శిక్షకుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించింది.**

మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ (MRF) ని సమర్ధవంతంగా నిర్వహించడంలో పాల్గొనేవారి సామర్థ్యాన్ని పెంపొందించడమే ఈ శిక్షకుల శిక్షణా కార్యక్రమం (ToT) యొక్క ప్రధానం లక్ష్యం. సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణకు మరియు వ్యర్థ కార్మికులతో వృత్తిపరమైన అనుసంధానానికి అవసరమైన సాంకేతిక మరియు ప్రవర్తనాపరమైన అంశాలు రెండింటిపై ఈ శిక్షణ దృష్టి సారించింది. **3 రోజులపాటు నిర్వహించబడిన ఈ శిక్షణా కార్యక్రమానికి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (DBRC) నుండి నళిని, మాధవరావు, రఘుపతి మరియు హేమలత పాల్గొన్నారు.**

## వేస్ట్ పిక్కర్ల కోఆపరేటివ్ సొసైటి నిర్మాణం, అభివృద్ధిపై మహారాష్ట్రలోని పూణేలో నిర్వహించిన శిక్షణా శిబిరంలో పాల్గొన్న వేస్ట్ పిక్కర్లు, డిబిఆర్‌సి ప్రతినిధులు



**ఈ 4 రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న వారికి శిక్షణ యొక్క ప్రాధాన్యత, విధానం మరియు లక్ష్యాలు స్పష్టంగా వివరించబడ్డాయి. గవర్నెన్స్ మరియు నాయకత్వంపై అవగాహన పెంపొందిస్తూ, మంచి నాయకుడి లక్షణాలు మరియు మంచి పరిపాలనా పద్ధతులు చర్చించబడ్డాయి.**

శిక్షణలో భాగంగా జ్ఞానం, నైపుణ్యం, దృక్పథం అనే అంశాలు అభివృద్ధి చేసుకునే విధానాలు గురించి వివరించారు. సంస్థల నిర్మాణాలు, వాటిలో ఉన్న సమస్యలు మరియు వాటి పరిష్కారాలపై విశ్లేషణ జరిగింది. వేస్ట్ పిక్కర్ల పరిస్థితులు, మార్కెట్లో వస్తున్న మార్పులు, వాటిని అనుగుణంగా మారాల్సిన అవసరం గుర్తించబడింది. శిక్షణలో పాల్గొన్న వారికి నాయకత్వ లక్షణాలు, సామర్థ్యాలను పెంపొందించేందుకు రోల్‌ప్లే, డిస్కషన్స్ వంటి పద్ధతులను ఉపయోగించారు. మొత్తంగా ఈ శిక్షణ ద్వారా భవిష్యత్తులో సమర్థవంతమైన నాయకత్వం, మంచి పాలన పద్ధతులు మరియు సామాజిక అభివృద్ధికి అవసరమైన దిశానిర్దేశం అందించబడింది.




# మండల స్థాయిలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై అవగాహనా సదస్సు




**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి మరియు ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సులు రాష్ట్రం లోని 5 జిల్లాలలో, 20 మండలాల్లో విజయవంతంగా నిర్వహించడం జరిగింది.** స్థానిక స్థాయిలో ఏరియా కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ మండల స్థాయి సదస్సులు యువతలో నైపుణ్యాభి వృద్ధి మరియు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా సాగాయి. ఈ సదస్సులకు ముఖ్య అతిథులుగా వివిధ శాఖల అధికారులు, నైపుణ్యాభివృద్ధి సంస్థల ప్రతినిధులు, బ్యాంకు అధికార్లు మరియు విద్యావేత్తలు పాల్గొని యువతకు మార్గదర్శనం చేశారు. యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన నిరుద్యోగ యువతకు మగ్గం వర్క్, టైలరింగ్, సెల్‌ఫోన్ రిపేర్, సీసీ కెమెరా టెక్నీషియన్ మరియు ఇతర నైపుణ్య






కోర్సులలో ఉచిత శిక్షణతో పాటు భోజన సౌకర్యం, సర్టిఫికెట్ అందజేస్తున్నామని తెలియజేశారు. శిక్షణ అనంతరం వ్యాపార రంగంలో ముందుకు వెళ్లేందుకు సంబంధిత బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కూడా కల్పించబడతుంది.

పోలీస్ శాఖ ప్రతినిధులు యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మంచి అలవాట్లు అలవరచుకోవాలని, ఉన్నత విద్యను అభ్యసించి కుటుంబానికి మరియు సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. విద్యావేత్తలు యువత తమ ఆసక్తులకు అనుగుణంగా టెక్నికల్ కోర్సులు నేర్చుకొని స్వయం ఉపాధి అవకాశాలను సాధించాలన్నారు. **దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీ వర్గాల జీవనోపాధి మెరుగుదల కోసం గ్రామ, మండల, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, సెమినార్లు, అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాల ద్వారా 20 మండలాల్లో మొత్తం 486 మంది నిరుద్యోగ యువతీ, యువకులకు అవగాహన కల్పించబడింది.** ⁕



చీరాల




గుంటూరు జిల్లా

**యువతకు, ఉద్యోగ, ఉపాధి నైపుణ్యాభివృద్ధి, అవకాశాలపై మండల సదస్సులు**




ఏలూరు జిల్లా

### డిబిఆర్‌సి ఆధ్వర్యంలో ఎన్టీఆర్, గుంటూరు, విశాఖ జిల్లాలలో

# వేస్ట్ పిక్కర్ల హక్కులు, అవకాశాలపై అవగాహన యాత్ర




**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ గత 30 సంవత్సరాలుగా సమాజంలో ఆదరణకు నోచుకోక, ప్రభుత్వ పథకాలు పొందలేక సామాజికంగా, ఆర్థికంగా బాగా వెనుకబడిన వేస్ట్ పిక్కర్లు, హెయిర్ పిక్కర్ల జీవన భద్రత, ఉపాధి, విద్య, ఆరోగ్యం, గృహ వసతి కల్పించడమే లక్ష్యంగా నిరంతరం పాటుపడుతోంది.**

**ప్రత్యామ్నాయ జీవనోపాధుల కల్పనలో భాగంగా చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు తోపుడు బండ్లు ఉచితంగా అందించడం, స్టీలు, తెల్ల సామాన్లు, ప్లాస్టిక్ వస్తువులతో సొంత వ్యాపారం చేసుకోవడానికి సహకరించడం, మూడు చక్రాల రిక్షాలు అందిస్తూ వారి ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకై డిబిఆర్‌సి పాటుపడుతోంది.**

**అందులో భాగంగా 2026 జనవరి 28 నుండి 30 వరకు "వేస్ట్ పిక్కర్లు, హెయిర్ పిక్కర్లకు వారి హక్కులు, అవకాశాలపై అవగాహన యాత్ర" ను 3 జిల్లాల్లో నిర్వహించింది.**

**ఎన్టీఆర్ జిల్లా:** **దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో విజయవాడ నగరంలో వేస్ట్ పిక్కర్లు మరియు హెయిర్ పిక్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్మిక చట్టాలు, ప్రభుత్వ సేవలను ఎలా పొందాలనే అంశాలపై జనవరి 28 నుండి జనవరి 30 వరకు మొబైల్ వ్యాన్ ద్వారా ప్రచారం చేసి అవగాహన కల్పించబడింది.**

కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ పి.డి గారైన శ్రీ వెంకటనారాయణ గారు జెండా ఊపి అవగాహన యాత్రను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న వేస్ట్ పిక్కర్లు మరియు హెయిర్ పిక్కర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండి, వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ జీవన భద్రతను మెరుగుపర్చుకోవాలని సూచించారు. మొబైల్ వ్యాన్ ద్వారా ప్రభుత్వ పథకాలు, మున్సిపల్ సేవలు, దరఖాస్తు విధానాలు, అవసరమైన పత్రాలపై కార్మికులకు తెలియజేశారు.

మొబైల్ వ్యాన్ ద్వారా ప్రభుత్వ పథకాలు, మున్సిపల్ సేవలు, దరఖాస్తు విధివిధానాలు, అవసరమైన పత్రాల వివరాలు కార్మికులకు తెలియజేశారు. విజయవాడలోని ఆర్ఆర్ పేట, వాంబే కాలనీ, సింగ్‌నగర్, కండ్రిక, ఆటోనగర్, కృష్ణలంక మరియు పడమట తదితర ప్రాంతాలలో అవగాహన యాత్రను నిర్వహించారు.

**ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి ప్రతినిధులు జామి రమాదేవి, రమేష్, అనిత, ప్రవల్లిక, ఒఎల్‌సి టీచర్ అనిత, యుసిడి సిబ్బంది మరియు కమిటీ లీడర్లు పాల్గొని మొబైల్ వ్యాన్ ద్వారా కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు, నమోదు ప్రక్రియలపై అవగాహన కల్పించి, అవసరమైన మార్గనిర్దేశం చేశారు.** *



మనిషి విలువ అతని కులంతో కాదు, అతని పనితో నిర్ణయించాలి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్




**గుంటూరు జిల్లా:** **దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేస్ట్ పిక్కర్లకు అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మూడు రోజుల అవగాహన యాత్ర నిర్వహించారు. 3 రోజులపాటు జరిగిన ఈ ఆటో ప్రచార యాత్రను డిబిఆర్‌సి ప్రతినిధులు రవితేజ, కనకదుర్గ, రజనిలు సమన్వయం చేశారు.**

అవగాహనా యాత్రను మెప్మా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థకు చెందిన టి.ఈ. రవికాంత్ గారు జెండాఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్ల సంక్షేమం కోసం కృషి చేస్తున్న డిబిఆర్‌సి సేవలు అభినందనీయమన్నారు. వేస్ట్ పిక్కర్లకు ప్రభుత్వ పథకాల గురించిన అవగాహన, పథకాలు పొందడానికి తప్పకుండా కావల్సిన రేషన్ ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రాలు వంటివి కలిగి ఉండాలన్నారు. డిబిఆర్‌సి ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహనా యాత్ర ద్వారా ఈ-శ్రమ్ కార్డు, బ్యాంక్‌లో పొదుపు ఖాతాలు, రేషన్ తదితర సామాజిక భద్రతా పథకాలు గురించిన అవగాహన వేస్ట్ పిక్కర్లకు, హెయిర్ పిక్కర్లకు కల్పించి, వాటిని పొందేందుకు అవసరమైన మార్గదర్శకత్వం అందించబడింది. ✱

---




**విశాఖపట్నం జిల్లా:** **విశాఖపట్నం జిల్లాలో అణగారిన వర్గాలకు హక్కులు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు డిబిఆర్‌సి ఆధ్వర్యంలో "వేస్ట్ పిక్కర్ల హక్కులు-అవకాశాలు"పై ఆటో చైతన్య యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యూసీడీ, మెప్మా డిపార్ట్‌మెంట్ పీడీ సరోజినీ గారి చేతులమీదుగా ప్రారంభించారు.** ఫిబ్రవరి 5 నుండి ఫిబ్రవరి 7 వరకు ఏఎస్ఎల్ కాలనీ, బ్యాగులవే కాలనీ, అంబేద్కర్ కాలనీ, గాజువాక ప్రియదర్శిని కాలనీ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వితంతు పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్, వికలాంగుల పెన్షన్, రేషన్, ఆరోగ్య సేవలు, ఉపాధి అవకాశాలు వంటి పథకాలపై ప్రజలకు వివరించారు. రెండవ దశలో నిర్వహించిన చైతన్య యాత్రలో ఎంఆర్‌ఓ బి.శ్రీనివాస్, డిప్యూటి ఎంఆర్‌ఓ రవికాంత్ చేతుల మీదుగా ఆటో యాత్రను ప్రారంభించడం జరిగింది. **ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నిఖిల, పసిఫిక్ కోఆర్డినేటర్లు ధనలక్ష్మి, అజయ్, గురునాథ్, కమ్యూనిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు ఇతర భాగస్వాములు పాల్గొన్నారు.** ✱

డిబిఆర్‌సి తోడ్పాటుతో..

## ప్రతిజ్ఞాపురి కాలని, ప్రకాశం జిల్లా యానాది, గంగిరెద్దుల నివాస ప్రాంతంలో

# సరికొత్త రహదారి నిర్మాణం



అధ్వాన స్థితిలో ఉన్న కాలనీకి చేరుకునే రహదారి - నిర్మాణానికి ముందు



డిబిఆర్‌సి చొరవతో కొత్త రహదారి - నిర్మాణం తరువాత

**ప్రాంతం:** ప్రతిజ్ఞాపురి కాలనీ, కురిచేడు మండలం, ప్రకాశం జిల్లా ● **పరిష్కరించబడ్డ సమస్య:** రహదారి

**ప్రకాశం జిల్లా కురిచేడు మండలం, ఆవులమంద పంచాయితీ పరిధిలోని ప్రతిజ్ఞాపురి కాలనీలో నివసిస్తున్న యానాది మరియు గంగిరెద్దుల కులాలకు చెందిన కుటుంబాలు గత 70 సంవత్సరాలుగా రహదారి సౌకర్యం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుమారు 250 కుటుంబాలు ఈ ప్రాంతంలో నివసిస్తూ రోజువారీ అవసరాల కోసం బయటకు వెళ్ళడానికి కూడా కష్టపడుతున్న పరిస్థితి నెలకొంది.**

వర్షాకాలంలో మట్టిరోడ్లు బురదమయంగా మారి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయేవి. చిన్న పిల్లలు, మహిళలు, అత్యవసర పరిస్థితుల్లో వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల విద్య, ఆరోగ్యం, జీవనోపాధులపై తీవ్ర ప్రభావం చూపాయి.

ఈ పరిస్థితిని స్థానికి కమ్యూనిటీ లీడర్ల ద్వారా తెలుసుకున్న డిబిఆర్‌సి సంస్థ తక్షణమే స్పందించింది. కాలనీకి ప్రత్యక్షంగా వెళ్ళి, ప్రజలందరినీ సమావేశపరచి వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకోవడం జరిగింది. స్థానిక ప్రజలతో, నాయకులతో కలసి సమస్య తీవ్రతను అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్ళింది.

డిబిఆర్‌సి నిరంతర ఫాలోఅప్ పలితంగా పంచాయితీరాజ్ శాఖ ద్వారా సుమారు రూ. 1,15,00,000/- నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో ప్రతిజ్ఞాపురి కాలనీలో కొత్త రహదారి నిర్మాణానికి అనుమతి లభించింది.

తదుపరి, డిబిఆర్‌సి సమన్వయంతో రహదారి నిర్మాణ పనులు వేగంగా ప్రారంభమై విజయవంతంగా పూర్తయ్యాయి. దీంతో కాలనీ ప్రజలకు రాకపోకలు సులభమయ్యాయి. అత్యవసర సేవలు అందుబాటులోకి వచ్చాయి. ప్రజల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడేందుకు దోహదపడతాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఈ రహదారి నిర్మాణం కేవలం మౌలిక వసతుల అభివృద్ధి మాత్రమే కాకుండా, గ్రామ ప్రజల జీవనంలో కొత్త ఆశను నింపింది. డిబిఆర్‌సి చేసిన సమర్థమైన జోక్యం వల్ల అత్యంత వెనుకబడిన కాలనీ అభివృద్ధి దిశగా అడుగు ముందుకు వేసింది.

**ప్రస్తుతం ప్రతిజ్ఞాపురి కాలనీ ప్రజలు డిబిఆర్‌సి కృషికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ జీవితాల్లో వచ్చిన ఈ మార్పును ఒక గొప్ప విజయంగా గుర్తిస్తున్నారు.** ✱



అజ్ఞానం మనిషికి పెద్ద శత్రువు. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

Dalit Bahujan Resource Centre ఆధ్వర్యంలో

# సావిత్రిభాయిపూలే 195వ జయంతోత్సవము




**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సావిత్రిభాయి గారి 195వ జయంతిని 8 జిల్లాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది.** ఈ సందర్భంగా హైస్కూల్స్, సామాజిక సంక్షేమ మరియు గిరిజన హాస్టల్స్‌లో అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి, విద్యార్థులకు సావిత్రిభాయి పూలే గారి జీవిత విశేషాలు, ఆమె చేసిన విద్యా సేవలు, మహిళా సాధికారతలో ఆమె పాత్ర గురించి వివరించారు.

బాలికల విద్య ప్రాముఖ్యత, సమాన హక్కులు, సామాజిక న్యాయం వంటి అంశాలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించబడింది.

మొత్తం 9652 మంది విద్యార్థులకు ఈ అవగాహనా కార్యక్రమాల ద్వారా చేరుకోవడం జరిగింది. వ్యాసరచన, డ్రాయింట్ పోటీలు, ప్రసంగ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించారు. విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. **ఈ జయంతి వేడుకలు సావిత్రిభాయి గారి ఆలోచనలు మరియు విలువలను కొత్తతరం విద్యార్థులకు చేరవేయడంలో ముఖ్యమైన అడుగుగా నిలిచాయి.**










# ఒఎల్‌సి ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమం




**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లాలో డిబిఆర్‌సి నిర్వహిస్తున్న ఒఎల్‌సి సెంటర్ల టీచర్లకు రెండు రోజుల "ఒఎల్‌సి ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమం" విజయవంతంగా నిర్వహించబడింది.** డిబిఆర్‌సి ఒఎల్‌సి కోఆర్డినేటర్ అమల మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. డిబిఆర్‌సి ప్రోగ్రామ్ మేనేజర్, డిప్యూటి డైరక్టర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్ ఒఎల్‌సి టీచర్ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పిల్లలను విద్యావంతులను చేసి, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల ప్రాధాన్యత మరువలేని దన్నారు. పిల్లలకు చదువు పట్ల ఆసక్తిని కలిగించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు.

శిక్షణలో భాగంగా ఉపాధ్యాయులు బృంద చర్చల్లో చురుకుగా పాల్గొన్నారు. తమ తరగతి బోధనా అనుభవాలు, బోధనలో ఎదురయ్యే సవాళ్లు, వాటికి అనుసరిస్తున్న పరిష్కార పద్ధతులను పంచుకున్నారు. పిల్లల అభ్యాస స్థాయిని మెరుగు పరచడానికి అనుసరించాల్సిన పద్ధతులు, సులభ విధానాలు, విద్యార్థి కేంద్రిత అభ్యాసంపై ప్రత్యేకంగా దృష్టి సారించబడింది. అలాగే ఉపాధ్యాయుల మధ్య ఉత్తమ పద్ధతులను పంచుకోవడం ద్వారా పరస్పరం నేర్చుకునే వాతావరణం ఏర్పడింది. శిక్షణలో భాగంగా పిల్లల హాజరు శాతం పెంపు, వారి ఆసక్తిని పెంచే బోధనా పద్ధతులు, ప్రాథమిక నైపుణ్యాల అభివృద్ధి వంటి అంశాలపై చర్చించారు.

**విశాఖపట్నంలో 2 రోజులపాటు జరిగిన ఒఎల్‌సి టీచర్ల శిక్షణా కార్యక్రమంలో డిబిఆర్‌సి విశాఖ ప్రతినిధులు, ఒఎల్‌సి ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.** *



**విశాఖపట్నంలో వేస్ట్ పికర్ల కుటుంబాలకు చెందిన యువకులకు, మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణపై అవగాహన సదస్సు**



హక్కులు అడుక్కునేవి కావు, సాధించుకోవాల్సినవి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

# వేస్ట్ పిక్కర్లకు సామాజిక భద్రతా పథకాల ద్వారా జీవన భద్రత

**2500** మంది వేస్ట్ పిక్కర్లు, హెయిర్ పిక్కర్లు మరియు ఇతర అసంఘటిత వ్యర్థ కార్మికులను గుర్తించి, వారికి కనీసం రెండు సామాజిక భద్రతా ప్రయోజనాలను అందించే లక్ష్యంతో డిబిఆర్‌సి, DBRC, Hasiru Dala, UNDP మరియు HUL సంస్థల సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేసింది.

నిర్దేశిత మూడు నెలల వ్యవధిలో **2507** మందికి ఈ–శ్రమ కార్డులు నమోదు చేయించగా, **2545** మందిని PMJJBY తదితర సామాజిక భద్రతా పథకాలలో చేర్పించడం జరిగింది. అదేవిధంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, సామాజిక భద్రతా పథకాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడినవి.

ఈ పథకాల ద్వారా అసంఘటిత కార్మికులకు ప్రమాద బీమా, జీవిత బీమా, ఆరోగ్య రక్షణ వంటి భద్రతా ప్రయోజనాలు లభించడంతో పాటు, భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సులభంగా పొందే అవకాశాలు కూడా కల్పించబడ్డాయి. అలాగే వారి జీవన భద్రత, ఆర్థిక స్థిరత్వం మరియు సామాజిక గుర్తింపు పెంపొందించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించింది.

## 'ఉత్థాన్' అవగాహన సదస్సులు



విశాఖపట్నం



పల్నాడు




ఇండియా లేబర్‌లైన్ - డిబిఆర్‌సి కృషితో

## వెట్టి చాకిరీ నుండి ఒడిశా వలస కార్మికుడికి విముక్తి

India LABOURLINE 1-800-833-9020 | DBRC Dalit Bahujan Resource Centre

**బాధితుడి పేరు:** దయా • **వయస్సు:** 49 సంవత్సరాలు

• **చిరునామా:** ముకిగుడా గ్రామం, రాణి బంధర్ పోస్ట్, కళాహండి జిల్లా, ఒడిశా రాష్ట్రం

**బాధితుడు దయా డిసెంబర్ నెలలో చేపల వేట పనుల కోసం నెల్లూరు జిల్లాకు వలస వెళ్లాడు. ఈ క్రమంలో ఒక మధ్యవర్తి ద్వారా రూ. 20,000/-ల ముందస్తు డబ్బు తీసుకున్నాడు. నెల్లూరు చేరుకున్న వెంటనే యజమాని దివ్య అతని మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని తన దగ్గర ఉంచింది. దీంతో బాధితుడు తన కుటుంబ సభ్యులతో పూర్తిగా సంబంధాలు కోల్పోయాడు. ఆ తర్వాత అతన్ని నిరంతరం చేపల వేట పనుల్లో బలవంతంగా పని చేయించుకుంటూ మానసిక వేధింపులకు గురిచేశారు.**

యజమాని వేధింపులు భరించలేకపోయిన దయా ఒక రోజు మరో ఫోన్ ద్వారా తన భార్యను సంప్రదించి, “ఇక్కడ నాకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దయచేసి పోలీసుల సహాయంతో నన్ను తీసుకువెళ్ళండి” అని చెప్పి తన బాధను తెలియజేశాడు.

ఈ సమాచారం అందుకున్న బాధితుని భార్య బంధువుల సహకారంతో డిబిఆర్‌సి-ఇండియా లేబర్‌లైన్ - (1-800-833-9020) గుంటూరు జిల్లా ఇన్‌ఛార్జి సురేష్ గారికి సమాచారం అందించింది. వెంటనే స్పందించిన ఇండియా లేబర్‌లైన్ ప్రతినిధులు బాధితుని కుటుంబాన్ని కలిసి నెల్లూరు జిల్లా కలెక్టర్ మరియు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీఓ)ను సంప్రదించారు.

బాధితుని ఖచ్చితమైన స్థానం తెలియకపోవడంతో, అతను కాల్ చేసిన మొబైల్ నంబర్‌ను డిఎస్పీకి పంపి లొకేషన్ ట్రేస్ చేయమని అభ్యర్థించారు. డిఎస్పీ ఆ నంబర్‌కు కాల్ చేసి యజమాని దివ్యతో మాట్లాడి బాధితుని స్థానం గుర్తించారు. విచారణలో బాధితుడు దయా కడప జిల్లా బద్వేల్ సమీపం లోని పిపి కుంట దగ్గర, పెన్నా నది అటవీ ప్రాంతంలో చేపల వేట పనుల్లో ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటన బాండెడ్ లేబర్ సిస్టమ్ యాక్ట్, 1976 చట్టం ప్రకారం స్పష్టమైన ఉల్లంఘన. అలాగే ఇది బాధితుని మౌలిక మానవ హక్కులపై తీవ్రమైన ఉల్లంఘనగా పరిగణించబడుతుంది.

**ఈ ఘటన వలస కార్మికులపై జరుగుతున్న దోపిడీకి స్పష్టమైన ఉదాహరణగా నిలుస్తుంది. తక్షణ చర్యలు తీసుకొని బాధితుడికి న్యాయం చేయడం అత్యవసరం అని భావించి ఇండియా లేబర్‌లైన్ ప్రతినిధులు కార్మికుడిని సురక్షితంగా తన సొంత ఇంటికి చేరుకోవడానికి సహకరించారు.** *



మనిషి గొప్పతనం అతని జన్మలో కాదు, అతని ఆలోచనల్లో ఉంటుంది. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

# అవుట్‌డోర్ లెర్నింగ్ సెంటర్ల పిల్లల విజ్ఞాన విహార యాత్ర

డిబిఆర్‌సి ఆధ్వర్యంలో 2026 మార్చి 14న, గుంటూరు, ఎన్టీఆర్, ఏలూరు మరియు పల్నాడు జిల్లాల్లోని అవుట్‌డోర్ లెర్నింగ్ సెంటర్ల (OLC) పిల్లల కోసం ఒక వినోదాత్మక పర్యటన కార్యక్రమం నిర్వహించబడింది.

| జిల్లా | పిల్లలను విహార యాత్రకు తీసుకెళ్ళిన ప్రాంతం |
|---|---|
| గుంటూరు | హాయ్‌ల్యాండ్, చినకాకాని |
| విజయవాడ | భవానీ ఐలాండ్, విజయవాడ |
| ఏలూరు | గులాబీతోట, ఏలూరు |
| నర్సరావుపేట | కొండవీడు పార్కు, నర్సరావుపేట |
| తిరుపతి | సైన్స్ సెంటర్, తిరుపతి |













# వెట్టిచాకిరీ నిర్మూలన దినోత్సవం-2026

వెట్టిచాకిరి వ్యవస్థ నిర్మూలన చట్టం అమల్లోకి వచ్చి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా డిబిఆర్‌సి 7 జిల్లాల్లో అవగాహనా కార్యక్రమాలు ఆటో ప్రచార యాత్రలు, ర్యాలీలు, కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో డిబిఆర్‌సి ప్రతినిధులు, కార్మికులు, ప్రజలు, పాల్గొన్నారు.











# మీడియాలో వచ్చిన కొన్ని డిబిఆర్‌సి కార్యక్రమాలు

## సంక్షేమ పథకాలపై అవగాహన ఉండాలి



జెండా ఊపి మొబైల్ వ్యాన్ ను ప్రారంభిస్తున్న ఎస్ఐ సత్యవతి

**ఇబ్రహీంపట్నం, జనవరి 30 (ఆంధ్రప్రభ):** ప్లాస్టిక్ వ్యర్థాలు ఏరుకునే వారు, వెంట్రుకలు సేకరించే వారు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ జీవన భద్రతను మెరుగుపరుచుకోవాలని ఇబ్రహీంపట్నం ఎస్సై ఎం.ఎల్. సత్యవతి అన్నారు. దళిత బహుజన్ రిసోర్స్ సెంటర్ (డీబీఆర్సీ) ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్మిక చట్టాలు, ప్రభుత్వ సేవలను ఎలా పొందాలి, అనే అంశాలపై ఇబ్రహీంపట్నంలో వ్యాన్ ద్వారా శుక్రవారం అవగాహన క్యాంపెయన్ నిర్వహించారు. దీనిని ఎస్సై సత్యవతి జెండా ఊపి ప్రారంభించారు. మొబైల్ వ్యాన్ ద్వారా ప్రభుత్వ పథకాలు, మున్సిపల్ సేవలు, దరఖాస్తు విధానాలు, అవసరమైన పత్రాల వివరాలను కార్మికులకు వివరించారు. కార్మికుల హక్కులను కాపాడటం, జీవనోపాధి భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా ఇలాంటి మొబైల్ వ్యాన్ అవగాహన క్యాంపెయిన్లను నిరంతరం కొనసాగిస్తుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో డీబీఆర్సీ ప్రతినిధులు జామి రమాదేవి, రమేష్, అనిత, ప్రవల్లిక, ఓఎల్సీ టీచర్ అనిత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వెట్టి చాకిరీ రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దుదాం

**జిల్లా కలెక్టర్**
**డాక్టర్ వి.వినోద్‌కుమార్**



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

**బాపట్ల:** వెట్టి చాకిరి రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ పేర్కొన్నారు. వెట్టి చాకిరి నిర్మూలన చట్టం అమల్లోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా బాండెడ్ లేబర్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ, కార్మిక శాఖ షాడోస్ డీబీఆర్‌సీ, ఎస్ఎఫ్ఐ, ఆర్‌డీ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో పోస్టర్లను జిల్లా కలెక్టర్ వి వినోద్‌కుమార్ సోమవారం ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెట్టి చాకిరి ఒక అమానుష సామాజిక దురాచారమని, దీనిని నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం 1976లో వెట్టి చాకిరి నిర్మూలన చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చిందని తెలిపారు. చట్టం అమలులోకి వచ్చి ఐదు దశాబ్దాలు గడిచాయని, బాపట్ల జిల్లాను వెట్టిచాకిరి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ ప్రతినబూనాలనీ పిలుపునిచ్చారు. జిల్లా కార్మిక శాఖ ఏసీఎల్ శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు గౌరవంగా, స్వేచ్ఛతో జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందని, వెట్టి చాకిరి చట్టవిరుద్ధమే కాకుండా మానవ హక్కుల ఉల్లంఘన అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, షాడోస్ ప్రతినిధులు రాజాసల్మాన్, భాగ్యలక్ష్మి, అలేఖ్య, డీబీఆర్‌సీ ప్రతినిధులు శ్రీలత, భగవాన్‌దాస్, ఎస్ఎఫ్ఐ ఆర్‌డీ ప్రతినిధులు కిశోర్, తిరుపతిరావు, సుజని తదితరులు పాల్గొన్నారు.



[illegible]

### హెయిర్ పికర్లకు జీవనోపాధి సాయం

[illegible]

## యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

● డీబీఆర్‌సీ ఏరియా కోఆర్డినేటర్ కె.నిర్మల





సమావేశంలో మాట్లాడుతున్న డీబీఆర్‌సీ ఏరియా కోఆర్డినేటర్ కె.నిర్మల

ప్రత్తిపాడు, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): యువత నైపుణ్యాన్ని పెంపొందించుకున్నప్పుడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని డీబీఆర్‌సీ ఏరియా కోఆర్డినేటర్ కె.నిర్మల అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో దళిత బహుజన రీసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలపై బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీడీయూజీకేవై కింద యువతకు మూడు నెలలు పాటు ట్యాలీ, కంప్యూటర్, బ్రాడ్‌బాండ్, ఐటీ అండ్ కమ్యూనికేషన్ స్కిల్స్, రిటైల్ కార్పొరేట్ బిజినెస్ స్కిల్స్‌పై మహిళలకు బ్యూటీపార్లర్, టైలరింగ్ పలు రంగాలపై శిక్షణ నిస్తారని. శిక్షణ కాలంలో ఉచిత హాస్టల్ వసతితో పాటు భోజన సదుపాయం కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివపార్వతి, యూనియన్ బ్యాంకు ఆర్‌సెటి ట్రైనింగ్ సెంటర్ కోఆర్డినేటర్ అంజలి, డీడీయూజీకేవై ఇనిస్టిట్యూట్ ఇన్‌చార్జ్ జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వేస్ట్ పిక్కర్స్, హెయిర్ పిక్కర్స్ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఇబ్రహీంపట్నం, జనవరి 30 (ఆంధ్రజ్యోతి):** వేస్ట్ పిక్కర్స్, హెయిర్ పిక్కర్స్ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని వారి జీవన ప్రమాణాలను మెరుగు పర్చుకోవాలని ఇబ్రహీంపట్నం ఎస్సై ఎం.ఎల్ సత్యవతి సూచించారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డీబీఆర్‌సీ) ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, వల్లూరు, మైలవరం, గొల్లపూడి ఏరియాల్లో నివసిస్తున్న వేస్ట్ పిక్కర్స్, హెయిర్ పిక్కర్స్ ప్రభుత్వ పథకాలు ఎలా పొందాలి అని అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన మొబైల్ వ్యాన్‌ను శుక్రవారం మహిళా ఎస్సై ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డీబీఆర్‌సీ ప్రతినిధులు జాని రమాదేవి, రమేష్, అనిత, తదితరులు పాల్గొన్నారు.

# మీడియాలో వచ్చిన కొన్ని డిబిఆర్‌సి కార్యక్రమాలు

## మహిళాభ్యున్నతే సమాజాభివృద్ధి : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



మహిళల హక్కులు, సమానత్వం, సాధికారతపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న మహిళా హక్కుల వారోత్సవాల సందర్భంగా దళిత బహుజన రీ-సోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) ఆధ్వర్యంలో ప్రచురించిన వాల్‌పోస్టర్లను నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కృతికాశుక్ల, ఎస్‌పి బి.కృష్ణారావు, డిఆర్‌డిఏ పీడీ ఝాన్సీరాణి గురువారం ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ మహిళలపై వివక్షను తొలగించి సమాన హక్కులు కల్పించడం సమాజ అభివృద్ధికి అవసరమన్నారు. మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, విద్య, ఉపాధి, ఆరోగ్యం వంటి అన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వారోత్సవాల సందర్భంగా గ్రామాల్లో, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు ర్యాలీలు, చర్చా వేదికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోస్టర్ల ద్వారా మహిళల హక్కులు,చట్ట పరిరక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో నరసరావుపేట డిబిఆర్‌సి ఏరియా కో-ఆర్డినేటర్ తోకల సాంబయ్య, రాజుపాలెం మండలం ఏరియా కో-ఆర్డినేటర్ జి.కోటిరత్నం పాల్గొన్నారు.




## వెట్టిచాకిరి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: జిల్లా కలెక్టర్

వెట్టిచాకిరి వ్యవస్థ నిర్మూలన చట్టం అమలులోకి వచ్చి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా కలెక్టరేట్ వద్ద భారీ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వెట్టిచాకిరి రహిత సమాజం కోసం ఫిబ్రవరి 9 నుండి 13 వరకు ఐదు రోజుల పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ వ్యవస్థ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్మిక శాఖ, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ మరియు పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధికారులు పాల్గొని కరపత్రాల ద్వారా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు.

## నగర పరిశుభ్రతలో కార్మికుల పాత్ర కీలకం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: నగర పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అన్నారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆవరణలో పారిశుద్ధ్య కార్మికుల దైనందిన జీవితంలో వినియోగించే అల్యూమినియం వంట పాత్రలు, అవసరమైన ప్లాస్టిక్ సామగ్రిని కలెక్టర్ అందజేశారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 48 మంది కార్మికులకు అవసరమైన సామగ్రిని నిర్వాహకులు అందజేశారు. కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం, సేవా సంస్థలు సమన్వయంతో ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. రిసోర్స్ సెంటర్ ప్రతినిధులు అనిల్‌కుమార్, నిఖిల, అజయ్, గురునాథ్, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పారిశుద్ధ్య సిబ్బందికి సామగ్రి అందజేస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

## వేస్టు పికర్లు హక్కులను సాధించుకోవాలి: దేవకుమార్



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వేస్టు పికర్లు సంఘటిత శక్తిగా మారి తమ హక్కులను సాధించుకోవాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డీబీఆర్‌సీ) డైరెక్టర్ దేవ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం గోరంట్లలోని డి-స్క్వేర్ కన్వెన్షన్ హాలునందు 'రాష్ట్ర స్థాయి వేస్ట్ పికర్ల సదస్సు' డీబీఆర్‌సీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా దేవ కుమార్ మాట్లాడుతూ ఎందుకూ పనికిరాని చెత్త, ప్లాస్టిక్ వస్తువులను సేకరించి వాటిని పునర్వినియోగించటానికి కృషి చేస్తున్న వేస్ట్ పికర్లకు సమాజం ఎంతో రుణపడి ఉంటుందని కొనియాడారు. తమ పిల్లలను వారితో పాటు తీసుకుకెళ్లకుండా ప్రభుత్వ పాఠశాల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయడానికి తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డీబీఆర్‌సీ డిప్యూటీ డైరెక్టర్ శామ్యూల్ అనిల్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సామాజిక భద్రత పథకాలను సద్వినియోగం చేసుకుని వారి కుటుంబాలు అభివృద్ధి చెందాలన్నారు. గుంటూరు జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ సూపరింటెండెంట్ ఎ.పద్మావతి మాట్లాడుతూ ఎస్టీలకు ఎస్టీ కార్పొరేషన్ ద్వారా పలు రకాల పథకాలు ఉన్నాయని, ఆ పథకాలను ఉపయోగించుకుని అభివృద్ధి చెందడానికి ప్రయత్నం చేయాలన్నారు. మెప్మా ఐబీడీ హనుమా నాయక్ మాట్లాడుతూ వారికి పీఎం స్వానిధి పథకం ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా కో-ఆర్డినేటర్ జామి రమాదేవి, మల్లెల చిన్నప్ప, బి.రమేష్, వి.రవితేజ, భగవాన్‌దాస్, శ్రీలత, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగించుకోవాలి

### డీబీఆర్‌సీ రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్



సమ్మేళనంలో ప్రసంగిస్తున్న అల్లడి దేవకుమార్

గుంటూరు, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): సంచార జాతుల వారు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డీబీఆర్‌సీ) రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ కోరారు. గోరంట్లలోని డీస్క్వేర్ కన్వెన్షన్ హాల్లో డీబీఆర్‌సీ ఆధ్వర్యంలో శనివారం సంచార జాతుల రాష్ట్రస్థాయి సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ, సంచార జాతుల వారు స్థిర నివాసం ఏర్పరచుకోవాలన్నారు. సంచారంతో పిల్లల విద్యాభివృద్ధికి విఘాతం కలుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చే గృహ నిర్మాణ పథకాలను ఉపయోగించుకొని సొంత ఇంటి కలలను నెరవేర్చుకోవాలన్నారు. భిక్షాటన సంప్రదాయానికి ముగింపు పలకాలని, ప్రత్యామ్నాయ జీవనోపాధులకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని సూచించారు. డీబీఆర్‌సీ డిప్యూటీ డైరెక్టర్ దుక్క శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ, వెనుకబడిన వర్గాలకు నైపుణ్యాలను బలోపేతం చేయాలని, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను కల్పించాలని అన్నారు. ఈ సమ్మేళనంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ జిల్లా కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, రాష్ట్ర కోఆర్డినేటర్ ఎమ్ హేమలత, ఎన్టీఆర్ జిల్లా కోఆర్డినేటర్ జామి రమాదేవి, బండెల రమేష్, కూరపాటి నిర్మల, భగవాన్ దాస్, సాంబయ్య తోకల, కోటిరత్నం, కుంభ కనకదుర్గ, సంచార జాతుల నాయకులు పాల్గొన్నారు.

## Awareness Drive on Rights of Waste And Hair Pickers Held in Vijayawada

**The mobile van campaign was flagged off by P. Venkatanarayana, Urban Community Development Project Officer of the Vijayawada Municipal Corporation**

DBRC representatives Jami Ramadevi, Ramesh, Anita and Pravallika, along with UCD staff and committee leaders, participated in the programme and provided hands-on guidance to workers on registration processes and availing welfare services.

The organisers said the mobile van campaign has received a positive response, with several workers initiating steps to secure their entitled benefits.

## ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం చేయూత




రైతులకు అవగాహన కల్పిస్తున్న వెంకన్న

తాళ్లూరు: ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం చేయూత అందిస్తోందని దర్శి ఉద్యాన శాఖ అధికారి ఎం.వెంకన్న అన్నారు. మండలంలోని దారంవారిపాలెంలో ఎస్టీ, ఎస్సీ రైతులకు బుధవారం ఉద్యాన పంటల యాంత్రీకరణ పరికరాలు, సబ్సిడీతో అందించే షెడ్ నిర్మాణం, కూరగాయలు పండించే విధానంపై అవగాహన కల్పించారు. రైతులకు పవర్ టిల్లర్స్, రోటోవేటర్లు, డ్రిప్ ఇరిగేషన్ అనుబంధ పరికరాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. జిల్లా కో ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, రైతులు కాకి తిరుపతయ్య, పామిశెట్టి విజేంద్రరావు పాల్గొన్నారు.

# 2025 లో డిబిఆర్‌సి సాధించిన ఫలితాలు & ప్రభావం



## జీవనోపాధులు & వ్యవసాయాభివృద్ధి

- **220** మంది కౌలు రైతులకు పంట సాగు హక్కుల కార్డులు (సిసిఆర్‌సి) పొందడానికి సహకారం.
- **713** మంది రైతులకు పరికరాలు, కోళ్ళు, విత్తనాలు మరియు పెరటి మొక్కలు పొందడానికి సహాయం.
- **2,528** మంది రైతులకు వ్యవసాయం & అనుబంధ శాఖల నుండి వివిధ పథకాలు, సేవలు పొందడానికి సహకారం.
- **130** మంది వ్యవసాయ కార్మికులు ఎన్ఆర్ఇజిఎస్ కార్యకలాపాల ద్వారా లబ్ధి పొందడానికి సహకారం

## జీవన భద్రత

- **106** మంది దళిత మత్స్యకారులు / మహిళలు ఎన్ఎఫ్‌డిపి కింద నమోదు
- **8,035** మంది వేస్ట్ పిక్కర్లు నమస్తే పథకంలో నమోదు
- **197** మంది వేస్ట్ పిక్కర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాల కల్పన

## కార్మిక హక్కులు & సామాజిక రక్షణ

- **795** కేసులు లేబర్ లైన్‌లో నమోదు
- **267** కేసులు పరిష్కరించబడ్డాయి
- మధ్యవర్తిత్వం ద్వారా రూ. **2,91,47,691** వేతనాలు / పరిహారం ఇప్పించబడింది.
- **2,880** మంది ప్రధాన్ మంత్రి జన ఆరోగ్య యోజన (పిఎమ్‌జెఎవై) లో నమోదు
- **412** మంది పిఎమ్ జీవనజ్యోతి భీమా యోజనలో నమోదు
- **726** మంది పిఎమ్ పిఎమ్ సురక్ష బీమా యోజనలో నమోదు
- **3,782** మంది అసంఘటిత రంగ కార్మికులు ఇ-శ్రమ్ లో నమోదు
- **597** మంది బ్యాంకులు / పోస్టాఫీసుల్లో సేవింగ్స్ ఖాతాలు ప్రారంభించడానికి సహకారం

## మహిళా సాధికారత

- **189** మంది మహిళలు తల్లికి వందనం పథకం పొందడానికి సహకారం
- **373** మంది ఇంటి స్థలం/ ఇంటిని పొందడానికి సహకారం
- **122** మంది నిస్సహాయ మహిళలకు నాయకత్వ, లక్షణాలు రక్షణ చట్టాలపై అవగాహన

## విద్య & బాలల అభివృద్ధి

- **424** మంది బాల బాలికలు పాఠశాలలు & కాలేజీలలో చేరడానికి సహకారం
- **938** మంది పిల్లలు అవుట్‌డోర్ లెర్నింగ్ సెంటర్ల ద్వారా సేవలు పొందారు
- **3,200** మంది బాల బాలికలకు పిల్లల హక్కులు, వ్యక్తిగత భద్రత, రాజ్యాంగ విలువలపై అవగాహన

## యువత & నైపుణ్య అభివృద్ధి

**555** మంది యువతకు నైపుణ్య శిక్షణ మరియు ఉపాధి అవకాశాల కోసం సహాయం

## విపత్తు సహాయ కార్యక్రమాలు

- మొంథా తుఫాను **2,500** బాధిత కుటుంబాలకు నగదు సహాయం
- **1,300** కుటుంబాలకు నిత్యావసర వస్తువులు మరియు షెల్టర్ కిట్లు పంపిణీ

## మౌలిక వసతులు & ప్రాథమిక సేవల అభివృద్ధి

**52** గ్రామాలలో నీరు, పారిశుధ్యం, రోడ్లు, విద్యుత్ తదితర కనీస సౌకర్యాల మెరుగుదలకు సహకారం

**సమిష్టి కృషి - సుస్థిర భవిష్యత్తు**




**అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2026 సందర్భంగా గుంటూరులో మహిళా హక్కుల వారోత్సవాలను ప్రారంభిస్తున్న డిబిఆర్‌సి టీమ్**



**మహిళా హక్కుల పరిరక్షణ కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న మహిళా నాయకులను అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2026 సందర్భంగా గుంటూరులో సత్కరించిన దృశ్యం**


# దళిత బహుజన రిసోర్స్ సెంటర్

నెక్స్ట్‌జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ వెనుక, హోసన్న మినిస్ట్రీస్ దగ్గర, గోరంట్ల, అమరావతి రోడ్,
గుంటూరు-522 034. ఫోన్: 0863-2254271 | ఇ-మెయిల్: apdbrc@gmail.com